# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

4th ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 22 జూలై, 2025 | సంపుటి : 04 / సంచిక : 170/ పేజీలు : 8 / వెల : రూ.5/-





ఏపీ మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం..

## పాఠశాలల్లో హైరిజల్యూషన్ సీసీటీవీ కెమెరాలు

# తప్పనిసరి : సీబీఎస్ఈ ఆదేశం

- పాఠశాలల్లో భద్రతను మరింతగా బలోపేతం చేసేందుకు సీబీఎస్ఈ కీలక ఆదేశాలు జారీ
- అన్ని పాఠశాలల్లో హై రిజల్యూషన్‌తో కూడిన సీసీటీవీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి
- గోప్యతను దృష్టిలో ఉంచుకొని టాయిలెట్లు, వాష్‌రూమ్‌ల వద్ద సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు మినహాయింపు
- ఈ సీసీటీవీ కెమెరాలు హై రిజల్యూషన్‌తో ఆడియో విజువల్ సౌకర్యంతో ఉండాలని సూచన
- రియల్ టైమ్ ఆడియో-విజువల్ రికార్డింగ్‌తో కనీసం 15 రోజుల ఫుటేజీని నిల్వ చేయగల సామర్థ్యం ఉండాలి

అవసరమైన సంబంధిత అధికారులు 15 రోజుల బ్యాకప్‌ని యాక్సెస్ చేయగలిగేలా ఉండాలి పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల భద్రతతో పాటు సర్వైలెన్స్ మౌలిక వసతులను బలోపేతం చేయాలి

**దిల్లీ:** పాఠశాలల్లో భద్రతను మరింతగా బలోపేతం చేసేందుకు సీబీఎస్ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది. అన్ని పాఠశాలల్లో హై రిజల్యూషన్‌తో కూడిన సీసీటీవీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ మేరకు గత నిబంధనను సవరిస్తూ తన పరిధిలోని అన్ని పాఠశాలల యాజమాన్యాలకు సీబీఎస్ఈ కార్యదర్శి హిమాన్షు గుప్తా లేఖ రాశారు. దీని ప్రకారం.. అన్ని పాఠశాలల్లోని ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు,

..2వ పేజీలో

## గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే...

# అతిపెద్ద ఎకో సిస్టం..!!

హైడ్రోజన్ వ్యాలీ-అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు

**2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ**

- రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది
- రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం
- గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే ఈ డిక్లరేషన్ ఉద్దేశం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**అమరావతి:** గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ-అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే ఈ డిక్లరేషన్ ఉద్దేశమన్నారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీపై సీఎం రేవంత్

# కీలక ఆదేశాలు..!!


- వర్షాలపై అప్రమత్తంగా ఉండండి...
- హైదరాబాద్‌లో ప్రత్యేక బృందాలు...
- గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ముందస్తు చర్యలు..
- క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరి..
- వరి ధాన్యం, నీటి మేనేజ్మెంట్‌పై దృష్టి
- ఎరువుల స్టాక్‌పై స్పష్టత - కఠిన చర్యల హెచ్చరిక..

2లో

తెలంగాణలో వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వానాకాల పరిస్థితులపై సమీక్ష నిర్వహించిన సీఎం, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పూర్తి డీటేల్స్ తెలుసుకుందాం పదండి..



**వర్షాలపై అప్రమత్తంగా ఉండండి...** జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో 21 శాతం తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ, గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని సీఎం తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. **హైదరాబాద్‌లో ప్రత్యేక బృందాలు...**




## తెలుగు రాష్ట్రాలకు...

# భారీ వర్ష సూచన..

**ఈ ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వానలు..**

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. ఈదురుగాలులతోపాటు.. ఉరుములు మెరుపులతో వర్షాలు కురుస్తాయని అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో, ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీంతోపాటు ద్రోణి కొనసాగుతోంది..

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. ఈదురుగాలులతోపాటు.. ఉరుములు మెరుపులతో వర్షాలు కురుస్తాయని అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో, ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీంతోపాటు ద్రోణి కొనసాగుతోంది.. అంతేకాకుండా.. బుధవారం ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. వీటి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వచ్చే రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 30 నుంచి 40 కి.మీ.వేగంతో గాలులు వీస్తాయని.. కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది.

**ఏపీ వెదర్ రిపోర్ట్..** సోమవారం విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు

..2వ పేజీలో

## ఆగస్టు 15 నుంచి బస్సుల్లో మహిళలకు...

# జీరో ఫేర్ టికెట్..!!

..2వ పేజీలో


## జన్మదిన శుభాకాంక్షలు





శ్రీ కాటసాని రాంభూపాల్‌రెడ్డి గారు
మాజీ ఎమ్మెల్యే



శ్రీ శనివారపు వెంకట్రామ్‌రెడ్డి గారు
చైర్మన్, SVR ఇంజినీరింగ్ కాలేజ్

పాణ్యం మండలం, గగ్గటూరు గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషిచేస్తున్న శ్రీమతి సద్దల పద్మావతి సర్పంచ్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

శ్రీ సద్దల చంద్రశేఖర్‌రెడ్డి గారు
హెల్పింగ్ & సొసైటి అధ్యక్షులు
శ్రీమతి సద్దల పద్మావతి గారు, సర్పంచ్

యర్రం చంద్రశేఖర్ రెడ్డి, దస్తగిరి, అశోక్, బాషా, నూర్ జావిద్, మధు, మస్తాన్ రెడ్డి, సుధాకర్, అబ్బాస్, చోటు

## కొత్త రేషన్ కార్డుల పంపిణీపై సీఎం రేవంత్...

# కీలక ఆదేశాలు..!!

**(మొదటిపేజి తరువాయి)** హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తకుండా 150 బృందాలను ఏర్పాటు చేసినట్టు సీఎం వెల్లడించారు. వాతావరణ శాఖ సూచనల మేరకు కమాండ్ కంట్రోల్ సెం టర్ సమన్వయంతో టీంలను ముందుగానే పంపిస్తున్నట్టు తెలిపారు. పోలీస్ కమిషనరేట్లకు చెందిన ఉన్నతాధికారులు భద్రతా ఏర్పాట్లపై ప్రత్యక్షంగా గ్రౌండ్‌లో ఉండాలని స్పష్టం చేశారు.

**గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ముందస్తు చర్యలు...** పిడుగు పాటుతో జరిగే నష్టాలను నమోదు చేయాలని కలెక్టర్లను సీ ఎం ఆదేశించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడ కుండా ఐటీడీఏ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవా లన్నారు.పీహెచ్‌సీలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పటి కప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

**క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరి..** కలెక్టర్లు ఖచ్చితంగా రోజూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ఆకస్మిక తనిఖీలు చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. “అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు” అని హెచ్చరించారు. కలెక్టర్ల కార్యాచరణపై ప్రతిరోజూ ప్రభుత్వానికి పూర్తి రిపోర్టు అందించాలన్న ఆదేశాలను సీఎస్‌కు జారీ చేశారు.

**వరి ధాన్యం, నీటి మేనేజ్మెంట్‌పై దృష్టి-** వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి యాజమాన్యం (వాటర్ మేనేజ్మెంట్) పై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. “ఈ ఖరీఫ్ లో 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచాం,” అని సీఎం తెలిపారు.

**ఎరువుల స్టాక్‌పై స్పష్టత-కఠిన చర్యల హెచ్చరిక...** ఎరువుల కొరతపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించిన సీఎం, ప్రతి ఎరువుల షాప్ వద్ద స్టాక్ డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశించారు. స్టాక్ వివరాలు ఆన్ లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. యూరియాను ఇతర వ్యాపార అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. రైతుల కోసం ప్రత్యేక ఫిర్యాదు డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**రేషన్ కార్డులపై కీలక ఆదేశాలు-** రాష్ట్రంలో ఇప్పటివరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయని సీఎం తెలిపారు. గతంలో రేషన్ షాపులపై ప్రజల ఆసక్తి తక్కువగా ఉండేదని, ఇప్పుడు సన్న బియ్యం వల్ల రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందని వివరించారు. రేషన్ కార్డు, రేషన్ షాపుల విలువ పెరిగిందని తెలిపారు.

**రేషన్ కార్డుల పంపిణీ - కలెక్టర్ల సమన్వయం కీలకం...** ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు తప్పకుండా పాల్గొనాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు సమన్వయం చేయాలని సూచించారు.

### పాఠశాలల్లో హైరిజల్యూషన్ సీసీటీవీ కెమెరాలు

## తప్పనిసరి : సీబీఎస్ఈ ఆదేశం

**(మొదటిపేజి తరువాయి)** లాబీలు, కారిడార్లు, మెట్లు, తరగతి గదులు, ప్రయోగశాలలు, లైబ్రరీ, క్యాంటీన్ ప్రాంతం, స్టోర్ రూమ్, ఆట స్థలాల్లో వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు. గోప్యతను దృష్టిలో ఉంచుకొని టాయిలెట్లు, వాష్‌రూమ్‌ల వద్ద సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు మినహా యింపు కల్పించినట్లు పేర్కొ న్నారు. అయితే, ఈ సీసీటీవీ కెమెరాలు హై రిజల్యూషన్‌తో ఆడియో విజువల్ సౌకర్యంతో ఉండాలని సూచించారు. రియల్ టైమ్ ఆడియో-విజువల్ రికార్డింగ్‌తో కనీసం 15 రోజుల ఫుటేజీని నిల్వ చేయగల సామర్థ్యంతో కూడినవిగా ఉండాలని పేర్కొన్నారు. అవసరమైన సంబంధిత అధికారులు 15 రోజుల బ్యాకప్‌ని యాక్సెస్ చేయగలిగేలా ఉండాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల భద్రతతో పాటు సర్వైలెన్స్ మౌలిక వసతులను బలోపేతం చేయడంలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

### తెలుగు రాష్ట్రాలకు...

## భారీ వర్ష సూచన..!!

**(మొదటిపేజి తరువాయి)** జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి-మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు వంటి వాటి దగ్గర నిలబడరాదన్నారు.

**తెలంగాణ వెదర్ రిపోర్ట్..** సోమవారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. మధ్యాహ్నం 3 తర్వాత హైదరాబాద్, మధ్య తెలంగాణ, ఉత్తర తెలంగాణ అంతటా వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం తెలిపింది.

## నిరుద్యోగులకు ఎగిరి గంతేసే న్యూస్..

### వరుస ఉద్యోగ నోటిఫికేషన్‌లు వస్తున్నాయ్!

**త్వరలోనే వరుస జాబ్ నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) సన్నద్ధమవుతోంది. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ అమల్లో భాగంగా సంబంధిత ప్రభుత్వ శాఖల నుంచి రోస్టర్ పాయింట్లు కమిషన్‌కు చేరాయి. దీంతో వరుస నోటిఫికేషన్‌లు ఇచ్చేందుకు ఏపీపీఎస్సీ సిద్ధమవుతోంది..**




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిరుద్యోగులకు కూటమి సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలోనే వరుస జాబ్ నోటిఫికేషన్లు విడుదలకానున్నాయి. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) సన్నద్ధమవుతోంది. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ అమల్లో భాగంగా సంబంధిత ప్రభుత్వ శాఖల నుంచి రోస్టర్ పాయింట్లు కమిషన్‌కు చేరాయి. దీంతో వరుస నోటిఫికేషన్‌లు ఇచ్చేందుకు ఏపీపీఎస్సీ సిద్ధమవుతోంది. అటవీ శాఖలో 691 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే నోటిఫికేషన్ (06/2025) జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టులతోపాటు త్వరలోనే అటవీ శాఖలోనే 100 సెక్షన్ ఆఫీసర్ పోస్టులు, ఇతర శాఖలకు చెందిన మరో 75 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌లు రానున్నాయి. అటవీ శాఖలోని సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సంబంధించి మరో వారం రోజుల్లోనే నోటిఫికేషన్ వెలువడనుంది.

**శాఖల వారీగా వెలువడనున్న నోటిఫికేషన్లు ఇవే..** ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖలో జూనియర్ ఎకౌంట్స్ ఆఫీసర్ కేటగిరీ 2, సీనియర్ ఎకౌంటెంట్ కేటగిరీ 3, జూనియర్ ఎకౌంటెంట్ కేటగిరీ 4 కింద మొత్తం మూడు కేటగిరీలు కలిపి 11 పోస్టులు, టెక్నికల్ అసిస్టెంట్ (భూగర్భ నీటిపారుదల) పోస్టులు 4, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ (మత్స్యశాఖ) పోస్టులు 3, హార్టికల్చర్ ఆఫీసర్ (ఉద్యానవన) పోస్టులు రెండు ఉన్నాయి. ఇక అగ్రికల్చర్ ఆఫీసర్ (వ్యవసాయ శాఖ)లో 10 పోస్టులు, కార్యనిర్వహణ అధికారి (దేవాదాయ) పోస్టులు 7, జిల్లా సైనిక అధికారి పోస్టులు 7, గ్రంథ పాలకులు (ఇంటర్ విద్య) పోస్టులు 2, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు 1 (క్యారీ ఫార్వర్డ్), జూనియర్ అసిస్టెంట్ టైపిస్టు పోస్టులు 1 (ప్రిజన్స్) (క్యారీ ఫార్వర్డ్)-1, ఇతర శాఖల్లో ఇంకొన్ని పోస్టులకు నోటిఫికేషన్లు విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ పోస్టులకు ఏపీపీఎస్సీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది. సిలబస్‌ను అనుసరించి ఉమ్మడిగా పరీక్షలు నిర్వహించాలా? వద్దా? అనే దానిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులు, ఇతర పోస్టుల భర్తీలోనూ ఉమ్మడి పరీక్ష విధానాన్ని ఏపీపీఎస్సీ అనుసరించింది. దీనిపై స్పష్టత వచ్చిన తర్వాత ఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌లు జారీ చేసే అవకాశం ఉంది.

# ఏపీ మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం..

### సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు!

**రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం వచ్చే నెల 15 నుంచి అమలు కానుంది. దీని అమలుకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకం ప్రజలకు లబ్ధి ఎలా కలిగిస్తుందో స్పష్టంగా తెలిపేందుకు ‘జీరో ఫేర్ టిక్కెట్’ విధానాన్ని తీసుకురావాలని సీఎం సూచించారు. ఈ టిక్కెట్‌లో ప్రయాణికురాలు..**

**అమరావతి, జులై 21:** ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు కానుంది. దీని అమలుకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకం ప్రజలకు లబ్ధి ఎలా కలిగిస్తుందో స్పష్టంగా తెలిపేందుకు ‘జీరో ఫేర్ టిక్కెట్’ విధానాన్ని తీసుకురావాలని సీఎం సూచించారు. ఈ టిక్కెట్‌లో ప్రయాణికురాలు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లింది, టిక్కెట్ ధర ఎంత, అందులో ప్రభుత్వం ఎంత మేర రాయితీ ఇచ్చింది వంటి సమాచారం స్పష్టంగా ఉండాలన్నారు. ఇలా చేస్తే లబ్ధిదారులకు ప్రభుత్వ మద్దతు ఏ స్థాయిలో ఉందో ప్రత్యక్షంగా తెలుస్తుందని సీఎం పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన సాఫ్ట్‌వేర్ అభివృద్ధికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.




**ఇతర రాష్ట్రాలలో అధ్యయనం - పథకాన్ని సమర్థంగా అమలు చేయాలన్న సీఎం...** సోమవారం సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతోన్న ఈ పథకం వల్ల ఆయా ప్రభుత్వాలపై ఎంత వ్యయం పడుతోంది?, మన రాష్ట్రానికి ఇది ఎంత భారంగా మారే అవకాశం ఉందో? సీఎం సమీక్షించారు. ఏ పరిస్థితుల్లోనూ పథకాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేయాలని స్పష్టం చేస్తూ, ముందస్తు ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇది మహిళల ఆర్థిక, సామాజిక స్వావలంబనకు దోహదపడే చారిత్రాత్మక పథకంగా సీఎం పేర్కొన్నారు.

**‘ఆర్టీసీకి భారం కాకుండా లాభాల బాటలోకి నడిపించాలి’..** మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఆర్టీసీపై ఆర్థిక భారం పడకుండా చూసేందుకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు, నిర్వహణ వ్యయం తగ్గింపు, విభిన్న వ్యూహాల రూపకల్పన అవసరమని సీఎం పేర్కొన్నారు. సంస్థను లాభాల బాటలోకి తీసుకెళ్లే విధానంపై ప్రత్యేక కా ం ా ్య చ ్ ం ్ ణ రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు కీలక సూచనలు చేసారు. ఇకపై రాష్ట్రంలో ఎయిర్ కండిషన్డ్ ఎలక్ట్రిక్ బస్సులే కొనుగోలు చేయాలన్న దిశగా ముందడుగు వేయాలన్నది సీఎం ప్రధాన సూచన. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులను కూడా ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తే నిర్వహణ వ్యయం గణనీయంగా తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇందుకు అవసరమైన విద్యుత్‌ను ప్రభుత్వమే ఉత్పత్తి చేసుకోవాలని, అన్ని ఆర్టీసీ డిపోలలో చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని సీఎం స్పష్టంగా ఆదేశించారు

## తిరుమల భక్తులకు గుడ్‌న్యూస్

### క్యుఆర్ కోడ్స్‌తో అసలు విషయం చెప్పేయొచ్చు

**తిరుమలలో శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టీటీడీ మరో ప్రయత్నం చేస్తోంది. భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని సేవలను మెరుగుపరుస్తోంది. అత్యాధునిక టెక్నాలజీతో ముందుకు సాగుతోంది. తిరుమలలో శ్రీవారి భక్తులకు అందించే సేవలను టీటీడీ విస్తృతం చేస్తోంది. ఇప్పటికే అందిస్తున్న సేవలను మెరుగుపర్చడానికి...**

తిరుమలలో శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టీటీడీ మరో ప్రయత్నం చేస్తోంది. భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని సేవలను మెరుగుపరుస్తోంది. అత్యాధునిక టెక్నాలజీతో ముందుకు సాగుతోంది. తిరుమలలో శ్రీవారి భక్తులకు అందించే సేవలను టీటీడీ విస్తృతం చేస్తోంది. ఇప్పటికే అందిస్తున్న సేవలను మెరుగుపర్చడానికి కృషిచేస్తోంది. శ్రీ వేంకటేశ్వరుడి సన్నిధిలో భక్తుల అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తోంది. ఏడుకొండలవాడి దర్శనం కోసం వచ్చే భక్తుల నుంచి అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్న టీటీడీ ఫీడ్ బ్యాక్ సిస్టంను అమలు చేస్తోంది. ఈ మేరకు ఫీడ్ బ్యాక్ మేనేజ్మెంట్ సిస్టంను అందుబాటు లోకి తీసుకొచ్చింది. భక్తుల ఫీడ్ బ్యాక్ తెలుసుకునేందుకు ప్రత్యక్షంగా పరోక్ష పద్ధతులనుపయోగిస్తోంది టీటీడీ. ఇప్పుడందిస్తున్న సేవలకు అదనంగా ఎలాంటి సేవలు ఆశిస్తున్నారో తెలుసుకుంటోంది. ఇందుకు ఐవీఆర్‌ఎస్, వాట్సాప్ ద్వారా ఈ-సర్వే, శ్రీవారి సేవకుల ద్వారా మాన్యువల్ సర్వే లను ప్రారంభించి భక్తుల నుంచి అభిప్రాయాలు తెలుసుకుంటోంది టీటీడీ. ఎలక్ట్రానిక్ సర్వే విధాన%శీ% ద్వారా భక్తులు తిరుమల యాత్ర పూర్తి అనుభవం తెలుసుకుంటోంది. అన్న ప్రసాదం, కళ్యాణ కట్ట, శ్రీవారి ఆలయం, వసతి, క్యూ లైన్ల నిర్వహణ, లగేజ్ కౌంటర్ల పై ఇలా మొత్తం 16 అంశాలపై ప్రశ్నావళిని రూపొందించి ఐవీఆర్‌ఎస్ సర్వే నిర్వహిస్తోంది. ఏఐ అసిస్టెన్స్ బార్‌ను సైతం అందుబాటులోకి తెచ్చే యోచనలో ఉంది. వాట్సాప్ ఫీడ్ బ్యాక్ విధానం ద్వారా తిరుమల, తిరుపతిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను మొబైల్‌తో స్కాన్ చేస్తే చాలు అభిప్రాయం తెలిపే అవకాశం కల్పించింది. భక్తులు ఫీడ్ బ్యాక్ ఇచ్చేందుకు వాట్సాప్ నెం 9399399399ని ముందుకు తెచ్చింది. ఈ నెంబర్‌పై టీటీడీ అభిప్రాయ సేకరణ పేజీ ఓపెన్ అవుతుంది. భక్తులు తమ పేరు, విభాగం ఎంపిక చేసి అభిప్రాయం చెప్పే అవకాశం ఉంటుంది. అన్నప్రసాదం, శుభ్రత, కల్యాణకట్ట, లడ్డూ ప్రసాదం, లగేజీ, దర్శన అనుభవం, క్యూలైన్, గదులు ఇలా పలు అంశాలను సెలెక్ట్ చేసి ఫీడ్ బ్యాక్ ఇచ్చేలా అవకాశం కల్పించింది. మరోవైపు శ్రీవారి సేవకుల ద్వారా అభిప్రాయ సేకరణ కూడా టీటీడీ చేపట్టింది. సేవకులు నేరుగా భక్తులను కలిసి సేవలందుతున్న తీరు, మెరుగుకోసం చేపట్టాల్సిన చర్యలపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. త్వరలోనే టీటీడీ మొబైల్ యాప్, టీటీడీ బుకింగ్ పోర్టల్ నుంచి కూడా భక్తుల విలువైన సలహాలు సూచనలు తీసుకొనడానికి అప్లికేషన్ రూపొందించనుంది. ఈవిధానాల ద్వారా భక్తులు తమ అభిప్రాయాలను తెలియజేసి సేవలను మెరుగు పరిచేందుకు తోడ్పడాల్సిందిగా టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.




## ఏపీ లిక్కర్ సేల్స్‌లో బ్రాండెడ్ హవా.. 56 శాతం పెరిగిన అమ్మకాలు..

**ఏపీ మద్యం అమ్మకాల్లో బ్రాండెడ్ లిక్కర్ శాతం గణనీయంగా పెరిగింది. గతంలో 7శాతం ఉన్న బ్రాండెడ్ లిక్కర్ అమ్మకాలు ఇప్పుడు 56శాతానికి పెరిగాయి. కొత్త ప్రభుత్వం విధానాలు కూడా దీనికి బాగా కలిసొచ్చాయి. ఇదే సమయంలో చీప్ లిక్కర్ అమ్మకాలు 68శాతం నుంచి 7శాతానికి పడిపోయాయి.**

ఆంధ్రప్రదేశ్ మద్యం మార్కెట్‌ని ఒక్కసారి విశ్లేషిస్తే అనేక ఆసక్తికర అంశాలు బయటపడుతు న్నాయి. 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం దశల వారీగా మద్యనిషేధం పేరుతో బ్రాండెడ్ మద్యా న్ని దూరం చేసింది. అంతే కాకుండా పేదలు మద్యా నికి దూరంగా ఉండా లంటే ధరలు ఎక్కువగా ఉండాలంటూ రేట్లు పెంచడంతో పాటు మద్యం దుకాణాల సంఖ్యను తగ్గించింది. దీంతో బ్రాండెడ్ లిక్కర్ సేల్ గణనీయంగా తగ్గిపోయింది. అయితే కూటమి ప్రభుత్వం తెచ్చిన కొత్త పాలసీతో బ్రాండెడ్ మద్యం అమ్మకాల్లో ఊహించని స్థాయిలో మార్పులు చోటుచేసుకున్నాయి. గతంలో ఏడు శాతం ఉన్న బ్రాండెడ్ మద్యం అమ్మకాలు ప్రస్తుతం 56 శాతానికి పెరిగాయి.

**ఏడాదిలో 7శాతం నుంచి 56శాతానికి..** వాస్తవానికి 2024 జూన్ నాటికి రాష్ట్రంలోని మొత్తం మద్యం అమ్మకాల్లో బ్రాండెడ్ లిక్కర్ వాటా కేవలం 7శాతం మాత్రమే ఉండేది. కానీ 2025 జూన్ నాటికి అదే వాటా ఏకంగా 56 శాతానికి చేరింది. ఇది 700శాతం పెరుగుదల అన్నమాట. ఇది కేవలం గణాంకం మాత్రమే కాదు. పాలసీ, వినియోగ, మార్కెట్ స్వభావం అన్నింటినీ ప్రతిబింబించేదని విశ్లేషకుల అభిప్రాయం.

**పాత పాలసీ vs కొత్త పాలసీ...** వైసీపీర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో బ్రాండెడ్ మద్యం వినియోగాన్ని ‘లగ్జరీ’గా పరిగణించి, అధిక ధరలు, తక్కువ లభ్యత ద్వారా గణనీయంగా తగ్గించారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తరకం బ్రాండ్ల మద్యాన్ని అందుబాటులో పెట్టారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారు ఆశ్చర్యపోయేవారు. నాణ్యతపై రకరకాల కామెంట్లు వచ్చేవి. అదే సమయంలో ఆటోమేటెడ్ లిక్కర్ సప్లై వ్యవస్థను నిలిపివేసి మాన్యువల్ విధానానికి వెళ్లారు. దీని వల్ల కొందరికి మాత్రమే లాభం చేకూరిందనే విమర్శలు ఉన్నాయి

**ఆటోమేటెడ్ ఇన్డెంట్ విధానం..** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల డిమాండ్ ప్రకారంగా బ్రాండెడ్ లిక్కర్‌ను అందుబాటులోకి తేవడమే కాకుండా, ఆటోమేటెడ్ ఇండెంట్ సిస్టమ్‌ను మళ్లీ ప్రవేశపెట్టింది. ఏ ప్రాంతంలో ఏ బ్రాండ్‌కు డిమాండ్ ఎక్కువగా ఉందో ఆ బ్రాండ్ సరఫరా జరుగుతోందని చెబుతోంది. కస్టమర్ డిమాండ్ ఆధారంగా సరఫరా జరిగే విధానానికి మార్కెట్ సహకరించడంతో, బ్రాండెడ్ అమ్మకాలు ఊహించని స్థాయికి చేరినట్టు ప్రభుత్వం చెప్పుతోంది.

**చీప్ లిక్కర్ 7శాతానికి డౌన్...** గత ప్రభుత్వ హయాంలో 68 శాతంగా ఉన్న చిన్న బ్రాండ్ల మార్కెట్ షేర్ ఇప్పుడు కేవలం 7 శాతానికి పడిపోయింది. ఇది అత్యంత ఆసక్తికరమైన మార్పు. మార్కెట్‌లో ఏ సరఫరాదారుడు 20 శాతానికి మించి వాటా కలిగి లేకపోవడం విశేషం.

**అమ్మకాల బూస్ట్...** యునైటెడ్ స్పిరిట్స్ (జానీ వాకర్, బ్లాక్ డాగ్, మెక్‌డోవెల్స్ నెం.1): అమ్మకాలు 15 రెట్లు పెరిగాయి రాడికో ఖైతాన్ (రాయల్ స్టాగ్, మ్యాజిక్ మూమెంట్స్): అమ్మకాలు 160శాతం పెరిగాయి కర్నాడ్: స్వదేశీ బ్రాండ్లతో 138శాతం గ్రోత్ పూర్తి స్థాయిలో బ్రాండ్ల పునరాగమనంతో మార్కెట్ టర్న్ అయింది.

**లిక్కర్ స్కాం తర్వాత పారదర్శకతపై దృష్టి...** గతంలో లిక్కర్ స్కాంపై విమర్శలు వెల్లువెత్తాయి. మిథున్ రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఇప్పుడు ఆటోమేటెడ్ విధానంతో సెంట్రలైజ్డ్ ఇన్వెంటరీ, డిమాండ్ బేస్డ్ ఇండెంటింగ్ ద్వారా పారదర్శకత తెస్తున్నామంటోంది ప్రభుత్వం.

**బ్రాండెడ్ లిక్కర్ కంట్రిబ్యూషన్...** 2024 జూన్‌లో 24 లక్షల కేసుల్లో కేవలం 1.7 లక్షలు బ్రాండెడ్ లిక్కర్. 2025 జూన్‌లో మొత్తం 30 లక్షల కేసుల్లో 16.8 లక్షలు బ్రాండెడ్ లిక్కర్.

**సారా తగ్గింది.. బ్రాండెడ్ దొరుకుతోంది...** ఇష్టమైన బ్రాండ్లు దొరకకపోవడమే అక్రమ మద్యం వైపు మొగ్గు చూపడానికి కారణమని ప్రభుత్వం చెబుతోంది. ప్రస్తుతం తొమ్మిది జిల్లాలను సారా రహిత జిల్లాలుగా ప్రకటించింది. ‘ఆపరేషన్ నవోదయం’ ద్వారా అక్రమ రవాణా, సారా తయారీపై కఠిన చర్యలు తీసుకుంది.

### ఆగస్టు 15 నుంచి బస్సుల్లో మహిళలకు...

## జీరో ఫేర్ టికెట్..!!

**అమరావతి :** ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సుల్లో జీరో ఫేర్ టికెట్ ఇవ్వాలని సంబంధిత అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఏ రాష్ట్రాలకు ఎంత భారం అనే అంశంపై చర్చించారు. ఉచిత ప్రయాణంతో లబ్ధి, 100 శాతం రాయితీ వివరాలను మహిళలకు ఇచ్చే జీరో ఫేర్ టికెట్‌లో పొందుపర్చాలన్నారు. “ఈ పథకం ఆర్టీసీకి భారం కాకుండా ఆదాయ మార్గాలు అన్వేషించాలి. నిర్వహణ వ్యయం తగ్గింపుతో సంస్థను లాభాల బాట పట్టించాలి. లాభాల ఆర్జన విధానాలు, మార్గాలపై కార్యాచరణ రూపొందించాలి. రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులే కొనుగోలు చేయాలి. ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్‌గా మారిస్తే నిర్వహణ వ్యయం తగ్గుతుంది. ఇందుకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలి. అన్ని ఆర్టీసీ డిపోల్లో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుపై అధ్యయనం చేయాలి”అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

## పాణ్యంలో యువకుడు
# దారుణ హత్య
**హత్య చేసి పోలీస్ స్టేషన్లో లొంగిపోయిన యువకులు**

**పాణ్యంజులై 21సూర్య న్యూస్:** మండల కేంద్రంలో డొంకు సమీపంలోని గోరుకల్లు రోడ్డు లో ఉన్న కూల్ డ్రింక్ షాపు వద్ద,ఆర్థిక లావాదేవీలతో ఒక వ్యక్తిని దారుణంగా



హత్య చేసిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు నంద్యాల పట్టణం బొమ్మల సత్రం కు చెందిన పరుచూరి అశోక్ చౌదరి ఫైనాన్స్ నిమిత్తం పాణ్యం గ్రామానికి చెందిన సుబ్బయ్యకు రూ. 40 లక్షల రూపాయలు ఇచ్చాడు. అశోక్ చౌదరి ఆదివారం రాత్రి సుబ్బయ్య కూల్ డ్రింక్ షాప్ దగ్గరకు వచ్చి తన ఇచ్చిన ఫైనాన్స్ డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగాడు.షాపులో సుబ్బయ్య లేకపోవడంతో అతని పెద్ద కుమారుడు సురేష్,అతని స్నేహితుడు రమేష్ డబ్బుల విషయంలో అశోక్ చౌదరితో మాట మాటకు పెరిగింది సహనం కోల్పోయిన సుబ్బయ్య కుమారుడు సురేష్ స్నేహితుడు రమేష్ తో కలిసి అశోక్ చౌదరిని దారుణంగా హత్య చేశారు.హత్య చేసిన సురేష్,రమేష్ వెంటనే పోలీస్ స్టేషన్లో లొంగిపోయారని,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కును
# లబ్ధిదారుడుకీ పంపిణీ
**- ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర**

**పార్వతీపురం జూలై 21 సూర్య న్యూస్** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును సోమవారం టిడిపి పార్టీ కార్యాలయంలోపంపిణీ చేసిన పార్వతీపురం ఎమ్మెల్యే



బోనెల విజయ్ చంద్ర లబ్ధిదారుడు వివరాలు బలిజిపేట మండలం తుమ్మరాడ గ్రామానికి చెందిన వెలగాడ రవికుమార్ కుటుంబ సభ్యులకు 40,503 రూ,,చెక్కును ఎమ్మెల్యే విజయ్ చంద్ర అందజేశారు.ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తున్నారని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే విజయ్ చంద్ర ని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెదంకలాం ప్రధాన కాలువ నీరు విడుదల చేసిన
# ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

**పార్వతీపురం జూలై 21 సూర్య న్యూస్** బలిజిపేట, వంగర మండలాలకు ప్రధాన సాగునీటి వనరుగా కొనసాగుతున్న పెదంకలాం ప్రధాన కాలువ నీటిని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సోమవారం విడుదల చేశారు.ప్రాజెక్టు వద్ద కొబ్బరికాయ కొట్టి,తలుపులు





ఎత్తి నీరు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ చంద్ర మాట్లాడుతూ కాలువ పరిధిలోని 8,270 ఎకరాలకు సాగునీరు అందించేందుకు నీరు విడుదల చేశామన్నారు. ఈ పరిధిలోని రైతులు జల వనరుల శాఖ అధికారులకు, నీటి సంఘం అధ్యక్షులకు సంపూర్ణ సహకారం అందించి ఆనకట్ట చివరి భూములకు కూడా సాగు నీరు అందించేలా సహకరించాలని ఆయన కోరారు. అనంతరం సువర్ణముఖీ నదిపై పడవ నడుపుతూ జీవిస్తున్న కార్మికులతో మాట్లాడి కొత్త బోటు ఏర్పాటుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెదంకలాం ప్రాజెక్ట్ చైర్మన్ గౌరు నాయుడు మండల తెదేపా అధ్యక్షులు వేణుగోపాలనాయుడు, అరకు పార్లమెంట్ బీ సీ సెల్ అధ్యక్షులు రామ్మోహనరావు, కొప్పల వెలమ రాష్ట్ర డైరెక్టర్ టిడిపినాయకులు వెంకటనాయుడు,టిడిపి నాయకులు సింహాచలంనాయుడు, సూర్యనారాయణ, మండల పెదపాపినాయుడు, శంకరరావు, మురళి,బాబ్జి, రాంబాబు,జలవనరుల శాఖ ఈఈ ప్రదీప్,డీఈ నారాయణరావు,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పదివేల రూపాయలు విలువైనటువంటి
# ఫుట్బాల్ షూస్ పంపిణీ

**మంత్రాలయం జూలై 21 సూర్య న్యూస్:** మండల కేంద్రమైన మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంత్రాలయం ఎస్సై శివాంజల్ మరియు



మంత్రాలయం టిడిపి నాయకులు వరదరాజుల చేతుల మీదుగా విద్యార్థులకు ఫుట్బాల్ షూస్ పంపిణీ చేసారు. ఎస్సై శివాంజల్ మాట్లాడుతూ క్రీడలలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అని అన్నారు , టిడిపి మండల నాయకులు వరదరాజులు మాట్లాడుతూ మేము ముందు ముందు మరిన్ని సేవలు మీకు చేస్తాము కష్టపడి బాగా ఆటలాడి మంత్రాలయం కు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విటోబా రావు, చంద్రశేఖర్, గోపాల్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, రవీంద్ర, నరసింహా రాజు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఇకడప బ్యూరో జూలై 21సూర్య న్యూస్:** ఐన్యూస్ ఉమ్మడి కడప జిల్లా బ్యూరో చీఫ్ శ్రీనివాసులుతో పాటు పొద్దుటూరు రిపోర్టర్ చెన్నయ్య పై కొందరు పనిగట్టుకుని తప్పుడు సమాచారంతో సమాజంలో అగౌరవపరుస్తూ నిరాధారమైన ప్రచారం చేయడంపై ఏపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర పూర్వ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకటరెడ్డి కలిసి జిల్లా ఎస్పీ ఇజి అశోక్ కుమార్ కు సోమవారం ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుపై వెంటనే స్పందిన ఎస్పీ తక్షణమే కేసు నమోదు చేసి వారం రోజుల్లోగా దర్యాప్తు పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని సంబంధిత పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఏపియుడబ్ల్యుజె నాయకులు మాట్లాడుతూ సంస్థకు తప్పుడు సమాచారంతో ఫిర్యాదులు చేయడమే కాకుండా మహిళలను అందులో ప్రస్తావించడం పట్ల ఎస్పీ అశోక్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో APUWJ ఏపియుడబ్ల్యుజె ఎలక్ట్రానిక్



మీడియా జిల్లా గౌరవ అధ్యక్షులు భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి, ఐన్యూస్ బ్యూరో చీఫ్ శ్రీనివాసులు, ఏపియుడబ్ల్యుజె నాయకులు మున్సిఫ్ టీవీ బ్యూరో సర్దార్, స్వతంత్ర బ్యూరో సుబ్బారెడ్డి, ఆంధ్రజ్యోతి బ్యూరో ఆంజనేయులు, ఇండియన్ ఎక్స్ప్రెస్ బ్యూరో నాగరాజు, కెమెరామెన్ శ్యామ్,




వీరాంజనేయులు, ఐన్యూస్ చానెల్ రిపోర్టర్స్ భువనేశ్వర్ రెడ్డి, పూల వెంకటసుబ్బయ్య, చెన్నయ్య, నరసింహులు, టీవీ5 సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భోగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు

**పామిడి జులై 21 సూర్య న్యూస్ :** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర దేవాలయం నందు సోమవారం ప్రత్యేక పూజలు చేసి మూలవిరట్ కి పలూ రకాల పూలతో



అభిషేకాలు అర్చనలు చేశారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు రామేశ్వర స్వామి మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి దేవాలయం శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి ఇప్పటివరకు సుప్రసిద్ధమైన దేవాలయంలో ఈ భోగేశ్వర దేవాలయం ఒకటి ఎందుకంటే ఇక్కడ ఉన్నటువంటి దేవాలయం పెన్నా నది ఒడ్డున ఉన్నందున రాయలసీమలో ఈ దేవాలయానికి ప్రత్యేక ఆకర్షణగా ఉన్నది స్వామివారిని దర్శించుకునేందుకు ఆంధ్ర కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల నుంచి భారీ ఎత్తున భక్తాదులు తరలివస్తుంటారని ప్రధాన అర్చకులు తెలియజేశారు.

## మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్‌ను...
# తీవ్రంగా ఖండిస్తున్నా
**జిల్లా వైఎస్ఆర్సిపి యూత్ జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దుకృష్ణంరాజు**


**సీతారామపురం జులై 21 సూర్య న్యూస్:** చంద్రబాబు కక్ష సాధింపుల్లో భాగమే వైఎస్సార్ సిపి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడమని ఈ అక్రమ



అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దుకృష్ణమరాజు అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును ఉద్దేశించి ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. మిథున్ రెడ్డి అరెస్టు అరాచక పాలనకు నిదర్శనమన్నారు.రాష్ట్రంలో జరుగుతున్నది సుపరిపాలన కాదని, అరాచక పాలన కొనసాగిస్తూ అధికారం ఉంది కదా అని లేని లిక్కర్ కేసును సృష్టించి వైఎస్సార్ సిపి నేతలపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి పద్ధతి కాదన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఏదో ఒక విధంగా వైఎస్ జగన్ చుట్టూ ఉన్న వారిపై తప్పుడు కేసులు బనాయించి వేధించాలనే లక్ష్యంతో సిఎం చంద్రబాబు పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.లిక్కర్ స్కాం అనేది వట్టి అభూత కల్పనేనని పార్టీ అధినేత వైఎస్ జగన్ ను బలహీన పరిచి నిర్వీర్యం చేయాలన్న కుట్రలతో చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లు కుట్రలకు తెర తీసారని ముద్దు కృష్ణంరాజు మండిపడ్డారు.రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవని అధికారం శాశ్వతం కాదని ఈ విషయాన్ని కూటమి పెద్దలు గ్రహించాలని హితవు పలికారు.ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును తామంతా తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రభుత్వ తీరును ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎండగడతామని పెద్దిరెడ్డి కుటుంబానికి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి యువత అండగా ఉంటుందని ముద్దు కృష్ణంరాజు తెలిపారు.

## గురుకులంలో ఆహారం సరిగా లేకపోవడం పట్ల
# ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆగ్రహం
**ఇలాంటి ఆహారాన్ని మీ ఇంట్లో తింటారా అని ప్రశ్నించిన ఎమ్మెల్యే**

**పార్వతీపురం జూలై 21 సూర్య న్యూస్ :** సితానగరం మండలం జోగింపేటలో గల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నిర్వాహకులు పెడుతున్న ఆహారం సరిగా లేకపోవడం పట్ల



ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం గురుకులంలో పర్యటించిన ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఆహారం రుచిగా లేకపోవడం నాణ్యత కొరవడం పట్ల, అన్నంలో పురుగులు ఉండటంతో నిర్వాహకులపై మండిపడ్డారు. ఇలాంటి ఆహారాన్ని మీ ఇంట్లో తింటారా అని నిలదీశారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గురుకులం ఆట స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అక్కడ పిచ్చి మొక్కలు వెలిసి గోతులు మయంగా ఉండటంతో ఆవేదన వెలిబుచ్చారు. వెంటనే జెసిబిని రప్పించి ఆగమేఘాలపై ఆట స్థలాన్ని బాగు చేయించారు. తమ కష్టాలపై ఎమ్మెల్యే స్పందించిన తీరు పట్ల అంబేద్కర్ గురుకుల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళా సంఘాల ఇక్కట్లు
# తొలిగేదిప్పుడో..!
**కమిటీ హాల్ ఏర్పడేది ఎప్పుడో**

**హన్మకొండ జులై 21 సూర్య న్యూస్:** పట్టణం లో 54 వ డివిజన్ కు చెందిన మహిళా సంఘాల మహిళల బాధలు వర్ణాతీతంగా తయారయ్యాయి మహిళా సంఘాల మహిళలు



సమావేశాలు నిర్వహించుకునేందుకు సరైన వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని మహిళలు వాపోయారు. మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఏదైనా గుడిని వెతుక్కోవలసిన పరిస్థితి ఏర్పడిందని గుడిలో పెట్టుకుంటే వ్యక్తిగత ఇబ్బందుల కారణాలవల్ల గుడికి వెళ్లలేక పోతున్నామని అంతేకాకుండా మహిళలు కనీస అవసరాలు తీర్చుకోవడానికి కూడా కుదరడం లేదని అందుకే ఒక కమిటీ హాల్ కావాలని ఈదే విషయాన్ని అధికారులకు మరియు నాయకులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం కనిపించడం లేదని అధికారులకు,నాయకులకు సమావేశాలు నిర్వహించుకోవడానికి మాత్రమే మహిళా సంఘాలు గుర్తుకొస్తున్నాయని మహిళా సంఘాల సమస్యలను తీర్చడానికి మాత్రం ఏ నాయకుడు ముందుకు రావడంలేదని ఇక్కడి మహిళలు విచారం వ్యక్తం చేస్తున్నారు వెంటనే ఒక కమిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని ఇక్కడ మహిళలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా మహిళల పట్ల చులకన భావం వదిలి మహిళలకు కావలసిన కమిటీ హాల్ కు కావలసిన స్థలం మరియు నిధులను సమకూర్చాలని కోరుకుంటున్నామని ఇదే విషయాన్ని స్థానిక కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం కూడా జరుగుతుందని మహిళలు తెలిపారు ఎక్కడ మహిళలు గౌరవింపబడతారో అక్కడ విజయం కొలువై ఉంటుందని నాయకుల గ్రహించాలని మహిళలు కోరుకుంటున్నారు.


## శ్రావణ మాస ఉత్సవాలకు ఆంజనేయ స్వామి
# మూలవిరాట్ దర్శన భాగ్యం కల్పించండి
**చక్రాయపేట జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి**

**వేంపల్లె జూలై 21సూర్య న్యూస్ :** రాయలసీమ లోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రం లోని ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేసి ఆంజనేయ స్వామి దేవాలయాన్ని పునః



ప్రారంభించి, ఆగస్టు లో నిర్వహించే శ్రావణ మాస ఉత్సవాలకు ఆంజనేయ స్వామి మూలవిరాట్ దర్శన భాగ్యం భక్తులకు కల్పించాలని చక్రాయపేట మండల జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం గండిక్షేత్రం కు చేరు కుని చైర్మన్ కావలి కృష్ణ తేజ తో కలిసి ఆలయ పనులను పరిశీలించారు. అనంతరం జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ స్వయంగా శ్రీరామచంద్రుడే గండిక్షేత్రం లో ఆంజనేయ స్వామిని తన బాణం తో ఇక్కడ చిత్రీకరించారు. ఇక్కడ ఆంజనేయ స్వామి సజీవంగా ఉండటంతో ఆ నాటి నుంచి గండిక్షేత్రం కొంగు బంగారం లా విరాజిల్లుతోంది. గండిక్షేత్రం ను మరింత అభివృద్ధి చేసేందుకు గత వైకాపా పాలనలో జగన్ మోహన్ రెడ్డి 28 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు. అప్పటి నుంచి ఆలయ అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రస్తుతం చిన్న చిన్న పనులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని, ఆ పనులు త్వరితగతిన పూర్తి చేయడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని అన్నారు. గండి శ్రావణ మాస ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు ఆంజనేయ స్వామి ని దర్శించుకుంటారని, కావున వెంటనే పెండింగ్ పనులు పూర్తి చేసి ఆలయాన్ని పునః ప్రారంభం చేసి శ్రావణమాస ఉత్సవాలకు ఆంజనేయ స్వామి మూల విరాట్ దర్శన భాగ్యం భక్తులకు కల్పించాలని ఆలయ అధికారులకు సూచించారు.

# రైతుల పొలాల్లో సర్వే రాయిని తొలగించింది ఎవరు..?



Adangal Report

| జిల్లా: Y.S.R. Kadapa , వై.ఎస్.ఆర్. కడప | | | | మండలం: ATLUR , అట్లూరు | | | | గ్రామం: మాడు... |
|---|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | సర్వే నెం | పూర్తి విస్తీర్ణం | సాగుకు పనికి రాని విస్తీర్ణం | సాగుకు పనికి వచ్చు విస్తీర్ణం | భూమి స్వభావం | శిస్తు (రూ.) | భూమి వివరణ | జలధారము |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 1039 | 11.4500 | 11.4500 | 0.0000 | ప్రభుత్వ భూమి | 0 | రస్తా | లేదు |

**కడప బ్యూరో జూలై 21 సూర్యన్యూస్ :** వైయస్సార్ కడప జిల్లా అట్లూరు మండలం మాడుపూరు పంచాయతీ పరిధిలోని మాడుపూరు గ్రామ రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 1039 లో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసే ప్రయత్నంలో రైతులు లేని సమయంలో పట్టాదారు భూముల సర్వే రాళ్లను తొలగించడం ఏమిటని సరిహద్దు పొలాల రైతులు మండి పడుతున్నారు. అధికార పార్టీ కార్యకర్త ప్రభుత్వ భూములను కబ్జా చేయడం



కాదని, ప్రజలకు సేవ చేసి ప్రజల మనసు గెలిచి ప్రజా నాయకునిగా ఎదిగి పార్టీకి మంచి పేరు తెచ్చి పెట్టే విధంగా నిలవాలేగాని సరిహద్దు రైతుల మధ్య ఘర్షణలు తలెత్తే విధంగా దిగజారుడు పనులు మానుకొని ప్రజల మెప్పు పొందే విధంగా ఎదగాలని రైతులు హితవు పలికారు. ఇలాంటి దిగజారుడు నాయకులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.



సూర్య



## మండలంలోని ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలి - డివైఎఫ్ఐ

**దేవనకొండ జూలై 21 సూర్య న్యూస్:** మండలంలో ప్రధాన విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు గ్రామీణ ప్రాంతాల రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వము, అధికారులు విఫలం అయ్యారని వెంటనే మండలంలోని ప్రధాన సమస్యలైనా వీటిని పరిష్కారం చేయాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర, శ్రీనివాసులు డిమాండ్ చేశారు.




సోమవారం స్థానిక ఎంపీడీవో కు డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర, శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో ముఖ్యమైన రోడ్లు డ్రైనేజీ మౌలిక సదుపాయాల లోపం తో ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, వర్షాకాల సీజన్ నేపథ్యంలో ఈ బాధలు మరింత ఎక్కువయ్యాయనీ ఈ నేపథ్యంలో మండలంలోని ప్రధాన రోడ్డైన ఈదుల దేవరబండ నుండి బేతపల్లి రోడ్డు, కప్పట్రాళ్ల నుండి బండగట్టు రోడ్డు, గుండ్లకొండ టు బేతపల్లి రోడ్డు, కర్నూలు బళ్లారి రోడ్డు నుండి పొట్లపాడు రోడ్డు, ఇలా చాలా గ్రామీణ ప్రాంతాల రోడ్లు అసౌకర్యంగా ప్రజలను ఇబ్బందులు గురి చేసే విధంగా ఉన్నాయనీ రోడ్లమీదకు రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి ఉందన్నారు. కావున వెంటనే నూతన రోడ్ల నిర్మాణం మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం అదేవిధంగా గ్రామాలలో సరైన సిసి రోడ్ల వ్యవస్థ లేక ఇళ్ళ ముందరే మురుగునీరు నిలిచి తీవ్ర అనారోగ్యాలకు, వ్యాధులకు గురవుతున్నారని పేర్కొన్నారు వెంటనే సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ ను మెరుగుపరచాలని శుభ్రపరచాలని కోరారు. ఈ సంవత్సరం విద్యా సంవత్సరం మొదలైంది టీచర్లను బదిలీలు జరిగాయి అయితే ఇంతవరకు చాలా స్కూళ్లలో బదిలీ అయిన టీచర్లు రాలేని నేపథ్యంలో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని పేర్కొన్నారు మండలంలోని గ్రామీణ ప్రాంతాల లింక్ రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలి అదేవిధంగా మరమత్తులు నిర్వహించాలనీ గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నటువంటి సీసీ రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టి ప్రజలను వ్యాధుల నుండి కాపాడాలని అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి గ్రామాలను శుభ్రపరచాలని విద్యా సంవత్సరం పూర్తి అయిన నేపథ్యంలో బదిలీ అయిన టీచర్లు సంబంధిత పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలనీ కోరారు మండల కేంద్రంలో హాస్టల్లో వెంటనే పునరుద్ధరించాలనీ ఈ ప్రాంతం విద్యార్థుల కలగా ఉన్నటువంటి మోడల్ స్కూల్ నిర్మాణాన్ని చేపట్టాలనీ కేజీబీవీ పాఠశాలను తరచుగా సందర్శించి విద్యార్థులకు సరైన వసతులు కల్పించేటట్లు చర్యలు తీసుకోవాలనీ వారు ఎంపీడీవో కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు చిన్న వీరేంద్రనాయుడు, మహేష్, వీరన్న, హనుమంతు, చిన్న, రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించండి

**భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్**

**వేంపల్లె జూలై 21సూర్య న్యూస్ :** వేంపల్లి లోని ఆలయాల అభివృద్ధి కి తోడ్పాటు నందించాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు



సోమవారం తిరుపతి లో టీటీడీ పాలక మండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. అ నంతరం ఆయన మాట్లాడుతూ వేంపల్లి లో గత ఆరు సంవత్సరాలుగా ప్రారంభానికి నోచుకోని టీటీడీ కల్యాణ మండపాన్ని తెరిపించాలని కోరారు. అలాగే వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం లో నాయిబ్రాహ్మణులను నియమించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే గండి క్షేత్రానికి టీటీడీ నుండి రావాల్సిన బంగారు, వెండి తో పాటు లడ్డూ ప్రసాదం తయారు చేయుటకు పోటు నిర్మాణానికి కావాల్సిన నిధులను టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నుండి మంజూరు చేయించాలని కోరగా, మంగళవారం జరిగే పాలకమండలి సమావేశం లో చర్చించి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్ర రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబోయిన రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యంపి.మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్ వెనకాల రెడ్ బుక్ జులుం

**వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంటెలెక్చువల్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి కట్టుబడి తానీషా**

**అనంతపురం జులై21సూర్య న్యూస్:** పట్టణంలోని విలేకరుల సమావేశంలో కట్టుబడి తానీషా మాట్లాడుతూ రాష్ట్రములో దశబ్దాల రాజాకీయ నేపథ్యం ఉన్న పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేయాలని ప్రత్యేక పన్నా గంపన్నిన లోకేష్,రెడ్ బుక్ ను అనుసరించి వారి అరాచకమైన పాలనలో భాగంగా ఈరోజు అప్రజాస్వామికంగా మిథున్ రెడ్డి ను అరెస్ట్ చేయడం అనునది భారత రాజ్యాంగానికి విరుద్ధ మని పార్లమెంట్ సభ్యులుగా రాష్ట్రానికి ప్రజా సేవలందిస్తున్న దీర్ఘ కాలంగా ప్రజామన్ననలు పొందుతున్న టువంటి పెద్దిరెడ్డి కుటుంబం మీద రాజాకీయ కక్షలో భాగంగా మిథున్ రెడ్డి ను అరెస్ట్ చేశారని, ఒకవేళ అరెస్ట్ చేస్తే ముందుగా చంద్రబాబును అరెస్ట్ చేయాలని ఎందుకంటే



రెండువేల పద్నాలుగులో తప్పుడు హామీలిచ్చి గద్దెనెక్కి అనేకమైన బేవరేజెస్ కంపెనీలకు అనుమతులిచ్చి విచ్చల విడిగా మద్యం తయారీ అమ్మకాలు చేశారని ఇప్పుడు కూడా అవే తప్పుడు హామీలిచ్చి హామీలు నెరవేర్చని చంద్రబాబును అరెస్ట్ చేయాలని లోకేష్,చంద్రబాబు,పవన్ కళ్యాణ్ కు ఇదే చివరి పదవులు ఎందుకంటే మిమ్మల్ని మీరు వ్రాసుకున్న రెడ్ బుక్ ను ప్రజలు తగలబెట్టె రోజులు దగ్గరపడ్డాయని అక్రమంగా అప్రజాస్వామికంగా అరెస్ట్ చేసిన మిథున్ రెడ్డి చేతిలో మహనీయులు అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అండగా ఉంది ఆ రాజ్యాంగమే అక్రమ అరెస్ట్ కు అడ్డుకట్ట వేస్తుందని కూటమి ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము.

# సేవ భావంతో సర్పంచ్ దాకా..!

**సేవతోనే ఊరికి మేలు చేసే అవకాశం దక్కింది...సేవతోనే మంచి గుర్తింపు...ఆదర్శ మహిళా సర్పంచ్ సద్దల పద్మావతి**

**నంద్యాల జూలై 21 సూర్య న్యూస్:** సేవా గుణం, ఆపదలో ఉన్నవారికి ఆదుకోవాలన్న తపన, ఉండడం వల్లే తనకు ఆ గుర్తింపు వచ్చిందని, సేవా భావంతోనే సర్పంచ్ దాకా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందని ఆదర్శ మహిళ సర్పంచు సద్దల పద్మావతి అన్నారు. సేవాగుణం తనలో ఉన్నందుకు అదే భావనతో తాను కూడా పనిచేస్తున్నందుకు తన ఊరి ప్రజల సహకారంతో తాను సర్పంచ్ గా ఎదిగానని ఆమె అన్నారు. అంతేకాకుండా పార్టీలో సైనికురాలిగా పనిచేస్తూ, ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందచేసే పథకాలను ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ తనదైన శైలిలో ప్రజల మమకారాన్ని పొందారామే. అంతేకాకుండా ఆమె చేసిన సేవా భావమే తనకు నేడు తన సొంత గ్రామమైన గగుటూరు గ్రామంలో 2021 వ సంవత్సరంలో సర్పంచ్ గా పోటీ చేసి 90 ఓట్ల మెజారిటీతో గెలుపొంది గ్రామంలోనే ఆదర్శ సర్పంచ్ గా రికార్డును తిరగరాసింది. సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కొత్తలోనే గ్రామ అభివృద్ధి కోసం తమదైన శైలిలో పనిచేస్తూ గ్రామానికి కావలసిన సౌకర్యాలను సమకూర్చటం కోసం తన సొంత నిధులతో ప్రజల అవసరాల మేరకు బోరు మోటర్లు హిందూ - ముస్లిం మైనారిటీ స్మశాన వాటిక మరమ్మతుతోపాటు పారిశుధ్య పనులను సొంతంగా చేయించామన్నారు. అలాగే సొంత గ్రామంలో ప్రజలు శుద్ధమైన జలాన్ని తాగేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ కు కృషి చేశారని, బీఎస్సీ బీఈడీ చదివిన ఉద్యోగం వైపు





ఆలోచించకుండా గ్రామ అభివృద్ధికి అడుగులు వేస్తూ అందరితో కలిసి మెలిసి ఉంటూ గ్రామాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నామన్నారు. అదేవిధంగా తన భర్త సభ్యుల చంద్రశేఖర్ రెడ్డి బీఎస్సీ కంప్యూటర్స్ పూర్తిచేసినా, వ్యవసాయం చేస్తూ నంద్యాల జిల్లా పరిధిలో హెల్పింగ్ అండ్ సొసైటీ స్థాపించి సేవా కార్యక్రమాలలో కుటుంబమంతా అడుగులు వేస్తూ ప్రజలకు చేరువయ్యామన్నారు. గ్రామమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న మహాత్ముల వాక్యానికి సూటిగా పనిచేస్తూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గగుటూరు గ్రామ అభివృద్ధి తన లక్ష్యంగా భావిస్తూ గ్రామ వాసులకు చేరువయ్యామన్నారు. అలాంటి వ్యక్తి సద్దన పద్మావతి పుట్టినరోజు సందర్భంగా ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ సూర్య వెలుగు జాతీయ దినపత్రిక షార్ట్ కట్ స్టోరీ....

## రాష్ట్రంలో సంపూర్ణ మద్య పాన నిషేధాన్ని అమలు చేయాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి**

**వేంపల్లె జూలై 21 సూర్య న్యూస్ :** సుపరి పాలన పట్ల, ప్రజా సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో సంపూర్ణ మద్య పాన నిషేధాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మద్యం కుంభకోణం లో వెలుగు చూస్తున్న విషయాల ద్వారా జగన్ పులివెందుల పరువు, కడప జిల్లా పరువు తీశాడని, ముఖ్యమంత్రి పదవికి కళంకం తెచ్చాడని ఆవేదన వెలిబుచ్చారు. త్రాగుబోతుల రక్తంతో ప్రభుత్వాలను నడపాలని, రాజకీయాలు చేయాలని



అనుకోవడం సిగ్గు చేటన్నారు. మండలానికి 4 మద్యం షాపులు, 40 బెల్ట్ షాపులు గా మద్యం పాలసీ తయారయిందన్నారు. తల్లికి వందనం, తదితర సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం ఇస్తున్న సొమ్ము తిరిగి మద్యం షాపులకు చేరుతోందన్నారు. త్రాగుడు మన సంస్కృతికి వ్యతిరేకం. సప్త వ్యసనాలలో త్రాగుడు ఒకటని మహా భారతం లో విదుర దేవుడు చెప్పాడు. కల్లు మానండోయ్ కళ్ళు తెరవండోయ్ అన్నాడు మహాత్ముడు. మద్యపాన నిషేధం అమలు సాధ్యం కాదు, ప్రభుత్వాలకు నిధుల కొరత ఏర్పడుతుంది అని చెప్పడం లో వాస్తవం లేదు. గుజరాత్, బీహార్, మిజోరం, నాగాలాండ్,లక్ష దీవులు సంపూర్ణ మద్య పాన నిషేధాన్ని అమలు చేస్తున్నాయి. మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తే ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. తద్వారా స్టేట్ జీఎస్టీ పెరుగుతుంది. గుజరాత్ లో రాష్ట్ర సొంత రెవెన్యూ రాబడి లో స్టేట్ జీఎస్టీ 48 శాతం,కాగా ఆంధ్ర ప్రదేశ్ లో కేవలం 11.40 శాతం మాత్రమే. అందుకు కారణం త్రాగుడు వలన కొనుగోలు శక్తి మన రాష్ట్రంలో తగ్గింది. సంపూర్ణ మద్య పాన నిషేధాన్ని అమలు చేస్తే కొందరు రాజకీయ నాయకులకు మాత్రమే నష్టం. మద్యం కుంభకోణాలు జరగ కుండా ఉండాలంటే సంపూర్ణ మద్య పాన నిషేధాన్ని అమలు చేయాలని తులసి రెడ్డి అన్నారు.

## బాలాజీ ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

**హిందూపురంజూలై 21సూర్య న్యూస్ :** స్థానిక పట్టణంలోని లక్ష్మీపురం లో వెలసిన శ్రీ బాలాజీ ఆలయ అభివృద్ధి కోసం వెంకటేశ్వర స్వామి భక్తాదులైన రిటైర్డ్ తహసిల్దార్ అంజన రెడ్డి దంపతులు ఎన్జీవో లేఔట్, డి ఆర్ కాలనీ వాసులు శ్రీ బాలాజీ ఆలయ అభివృద్ధికి తమ వంతు విరాళంగా ఒక లక్ష 25 వేల 116 రూపాయలు కమిటి సభ్యులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ కమిటీ సభ్యులు దుస్యలువలతోసన్మానం గావించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విజయ్ గోపాల్ వెంకట్రాముడు మరియు ఆలయ అర్చకులు కరణం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఆషాడ మాస సారే కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ జులై 21సూర్య న్యూస్ :** మండలంలో అంబారుపేట గ్రామంలోని ప్రసిద్ధ సత్యమ్మ అమ్మవారి దేవస్థానంలో సోమవారం నాడు జరిగిన ఆషాడ మాస సారే కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య పాల్గొని భక్తులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ శ్రీ సత్యమ్మ అమ్మవారి దేవస్థానం ప్రాంతీయ భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా విశేష గుర్తింపు పొందిందని,ఆషాడ మాస సారే కార్యక్రమం భక్తుల మధ్య ఐక్యతను మరియు ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తుందని అన్నారు. ఆమె దేవస్థాన అభివృద్ధికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు,దేవస్థాన కమిటీ సభ్యులు, మరియు పలువురు ప్రముఖులు మరియు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భక్తిపూర్వక వాతావరణంలో జరిగి, పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు.



## అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా

**మంత్రాలయం జూలై 21 సూర్య న్యూస్:** అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం అన్ని ప్రాజెక్టు కార్యాలయాల ముందు అంగన్వాడి వర్కర్స్ ధర్నా నిర్వహించారు. అందులో భాగంగా మంత్రాలయం ప్రాజెక్ట్ ఆఫీసు ముందు అంగన్వాడి వర్కర్స్ భారీ ఎత్తున ధర్నా చేపట్టారు. ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని గతంలో లాగే లబ్ధిదారులకు సంతకాలు పెట్టి సరుకులు పంపిణీ చేయాలని గ్రామాలలో నెట్వర్క్ అందక అంగన్వాడి టీచర్స్ చాలా ఇబ్బందులు పడుతున్నారు అలాగే ఫైవ్ జి నెట్వర్క్ ఉండే మొబైల్ లను సప్లై చేయాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ అన్నారు. అనంతరం సమస్యలను పరిష్కారం చేయాలని ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి ఎప్సిబా, కార్యదర్శులు విశాలాక్షి, భీమేశ్వరి,లుసమ్మ ,వరలక్ష్మి, సుజాత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు... పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత 60.57% శాతం

**గుంతకల్లు జూలై 21 సూర్య న్యూస్ :** పట్టణం లోని ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానామస్) బి.ఏ., బి.కామ్, బి.ఎస్సి, బీబీఏ కోర్సుల రెండవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను జూలై 21, 2025 న విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుండి డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. వెంకట రమణ మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రామ్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పరీక్షలకు మొత్తం 279 మంది విద్యార్థులు హాజరై169 మంది ఉత్తీర్ణత సాధించారు. ఫలితంగా మొత్తం ఉత్తీర్ణత శాతం 60.57% గా నమోదైంది. ఇందులో బి. శిరీష 8.63 గ్రేడ్ పాయింట్ సాధించి కళాశాల టాపర్గా నిలిచింది అని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. లక్ష్మయ్య మరియు ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ డా. ఆర్.నాగరాజు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఏ.లక్ష్మయ్య ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ, పరీక్షల నిర్వహణలో సహకరించిన ఎగ్జామినేషన్ కమిటీని ప్రత్యేకంగా ప్రశంసించారు. మార్క్ మెమోలు కళాశాల వెబ్సైట్ ద్వారా అందుబాటులో ఉంటాయని,విద్యార్థులు 22-07-2025 నుండి 28-07-2025 లోపు రీవాల్యూషన్ లేదా రీకౌంటింగ్ కు కళాశాల నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎ.రవి శంకర్ శర్మ, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## పేకాట స్థావరాలపై దాడులు – 11 మంది అరెస్టు

**వేంపల్లె జూలై 21సూర్య న్యూస్ :** పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్పి ఆదేశాల మేరకు దాడులు నిర్వహించినట్లు సీఐ ఉలసయ్య తెలిపారు. చక్రాయపేట



గ్రామానికి తూర్పు దిక్కున 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న మల్లేపల్లె రాజశేఖర్ నిమ్మ తోటలో పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నట్లు సీఐ ఉలసయ్య, ఎస్ఐ రంగారావు లు తెలిపారు. అనంతరం వారి వద్ద నుంచి 1,45,100 రూపాయలు నగదు, 11 సెల్‌ఫోన్లు, 4 మోటారు సైకిళ్లు , 2 కార్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ ఉలసయ్య, ఎస్ఐ రంగారావు లు తెలిపారు.

### హొళగుంద ధణాపురం డబల్ రోడ్డుకు

## ఎమ్మెల్యే వినతి

**హొళగుంద జూలై 21 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని హొళగుంద ధణాపురం ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలని, అలాగే డబల్ రోడ్డు కొరకు ప్రతిపాదనలు





పంపాలని ఆలూరు తాలూకా ఎమ్మెల్యే బి.విరుపాక్షి సోమవారం ఆర్ అండ్ బి ఎస్.ఈ. మహేశ్వర్ రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోని నుండి హొలగుందకు రావాలంటే ప్రజలు, ప్రయాణికులు అధికారులు సైతం హొళగుంద ధనాపురం రహదారి దుస్థితి చూసి ఇక్కడికి రాలేకపోతున్నారని అన్నారు. గతంలో ఎన్నోసార్లు ఈ రహదారి కొరకు తాము అధికారులకు విన్నవించామని గుర్తు చేశారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో రహదారి నిర్మాణం కొరకు టెండర్లను పిలిచి తాత్కాలికంగా పనులు కూడా చేపట్టారని, కావున ప్రజలకు ఎంతో అవసరమైన ఈ రహదారి మరమ్మతులు చేపట్టి డబల్ రోడ్డు కొరకు కూడా కృషి చేయాలని ఆయన సూచించారు. ఎందుకంటే ఈ రహదారి వెంట ప్రయాణం నరకప్రాయంగా మారిందని ఈ రహదారిపై ఆసుపత్రులకు వెళ్లాలంటే, రోగులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని చాలామంది ఈ యాక్సిడెంట్ల వల్ల చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. కావున ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు ఈ రహదారి నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైకాపా నాయకులు అభిమానులు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కేగిరి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంధాలయం ప్రారంభించిన

## ఎమ్మెల్యే ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

**పార్వతీపురంజూలై 21 సూర్య న్యూస్:** బలిజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 23.10 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే బోనెల



విజయచంద్ర సోమవారం మధ్యాహ్నం ప్రారంభించారు. గ్రంథాలయానికి ఫర్నిచర్ అవసరమని స్థానిక హెచ్ ఎం ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, నిధులు మంజూరు చేసి ఫర్నిచర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ నిర్మించిన వసతి గతంలోగృహాన్ని ప్రారంభించి విద్యార్థుల కష్టాలను గట్టేక్కించాలని వర్కర్స్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా దీన్ని త్వరలో ప్రారంభిస్థామని హామీ ఇచ్చారు.

### ఎల్ఎల్సీ దిగువ కాలువ నుండి...

## చిన్న కాలువలకు నీటి విడుదల

**హొళగుంద జూలై 21 సూర్య న్యూస్:** మండలంలోని ఎండి హళ్లి మరియు ఇంగళదహాళ్ గ్రామాల ఎల్ఎల్సీ కాలువ సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఆయకట్ట రైతుల కోసం సోమవారం ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ ఎల్ఎల్సి దిగువ కాలువ నుండి చిన్న





కాలువలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఉదయం శాస్త్రోత్తంగా ఎల్ఎల్సి డిస్ట్రిబ్యూటరీ నెం.68 వద్ద పెద్ద హరివాణం సెక్షన్ డబ్ల్యూయుఏ వైస్ చైర్మన్ కురువ వీర నాగప్ప మరియు మెంబర్లు జే.వీరభద్రయ్య స్వామి,తలారి చంద్రన్న మరియు రైతులతో కలిసి గంగి పూజను చేసి చిన్న కాలువలకు నీటిని విడుదల చేశారు. వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి కాలువలకు జూలై నెలలోనే నీటిని విడుదల చేయటం రైతులకు ఎంతో సంతోషాన్ని చేకూర్చే విషయమని అన్నారు. అలాగే చిన్న కాలువ నీటి ద్వారా ఎండి.హళ్లి , ఇంగళదహాళ్, చిన్న గోనెహాలు గ్రామాల ఆయకట్టు రైతులు ముందస్తుగా నీరు రావటం నియంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల కన్వీనర్ కురువ నాగరాజు యువ నాయకులు కురువ శరణప్ప, రైతులు బారిక కొండయ్య హరిజన అశోక్ నర్సప్ప వడ్డే మూకన్నా హరిజన ప్రభాకర్ చాకలి రంగప్ప తదితరాయకట్టు రైతులు పాల్గొన్నారు.

# కూటమి మోసాలను ఇంటింటికీ తీసుకెళ్దాం

### వైయస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్

### మండలంలో వైయస్ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం...బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంపై దిశానిర్దేశం








**సి.బెళగల్ జులై 21 సూర్య న్యూస్** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని, సుపరిపాలన అంటూ డ్రామాలు ఆడుతోందని వైయస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ విమర్శించారు. 'బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం మోసాలను,అక్రమ కేసులు, భూ ఆక్రమణలను ఇంటింటికి వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కోడుమూరు నియోజకవర్గంలోని సి బెళగల్ మండల వైయస్ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం సోమవారం డాక్టర్ ఆదిమూలపు సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. 'బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ' రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు సతీష్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా రాజకీయ గురువు మాజీ కుడా చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సేవ చేయాలని రాజకీయ వచ్చానని వారి వెంటనే ఉంటూ కోడుమూరు నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని ఆయన అన్నారు. గతంలో జరిగిన విధంగా కోడుమూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు ఎలాంటి అన్యాయం జరగకుండా వారికి న్యాయం జరిగే విధంగా నేను ముందుంటానని ఆయన అన్నారు. ఇప్పుడు పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకొని మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే వారికి చేయాల్సిన అన్ని పనులు వారికి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పుడు కూటమి ప్రస్తుత ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడే పరిస్థితిలో లేదని, 'రెడ్‌బుక్ రాజ్యాంగం' నడుస్తోందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకం కూడా పూర్తి చేయలేదన్నారు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం రూ. 2 లక్షల కోట్లకు పైగా సంక్షేమానికి ఖర్చు చేసిందని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో సంక్షేమ పథకాలు లేవని, వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి పథకాలను తాము చేసినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు, మాటలకు గ్యారెంటీ లేదని, చంద్రబాబు నాయుడు మోసగాడని అన్నారు. కూటమి పాలనలో చోటు చేసుకున్న అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడు తీసుకోవాలన్నారు. మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, సర్పంచులు శ్రీనివాస రెడ్డి, పాండు రంగన్న, దస్తగిరి, లోకేష్, ఇమ్మనియేలు, మంత్రాలయం, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ గోవిందా రెడ్డి, వైస్ ఎంపీపీ రఘు, జిల్లా అనుబంధాల నాయకులు నాగేశ్వర రెడ్డి, ఎస్ ఎం భాష, తులసిరెడ్డి,నరసింహారెడ్డి, పులి రాజు, కోడుమూరు నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు నరసింహులు, డాక్టర్ వింగ్ అధ్యక్షులు, కో ఆప్షన్ మెంబర్ హారోన్, వాలంటరీ విభాగం అధ్యక్షులు మల్లికార్జున, శంకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి,భాను ప్రకాశ్‌రెడ్డి,రామచంద్రారెడ్డి, రామాంజనేయులు, సి బెళగల్ మండలఎస్సీ సెల్ అధ్యక్షులు బొజ్జన్న, ఆర్‌టిఐ విభాగం అధ్యక్షులు నాగేష్, మహానంది , సురేష్, శేఖర్, శాంతి రాజు, సోషల్ మీడియా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్మికుల సమస్యలను

## వెంటనే పరిష్కరించాలి

### వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు

**జగ్గయ్యపేట జూలై21 సూర్య న్యూస్ :** స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగుతున్న మున్సిపల్ కార్మికుల దీక్షా శిబిరాన్ని సోమవారం




వైసీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇంచార్జి తన్నీరు నాగేశ్వరరావు సందర్శించి మద్దతు ప్రకటించారు. న్యాయపరమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమని ఆయన మండిపడ్డారు. తక్షణమే జీవో నెంబర్ 36 ప్రకారం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని, ఆప్కాస్ పరిధిలో ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు, ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు కళ్లు తెరచి సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు న్యాయం జరిగే వరకూ వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, తమ మద్దతు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ హాఫిజ్ జున్నీసా, దివ్వెల రామారావు, పెంటి శ్రీనివాసరావు, నంబూరి రవి, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, బాణావత్ రాజు, పిడమర్తి ప్రభు, మన్నె అప్పారావు, దర్శి వెంకటేశ్వర్లు, అమ్మనబోయిన గోపి, షేక్ ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### పి4 పథకం క్రింద 20 నిరు పేద

## కుటుంబాల దత్తత

**జగ్గయ్యపేట జూలై21 సూర్య న్యూస్:** పారామౌంట్ స్టీల్ చైర్మన్ వెనిగండ్ల సురేష్ పి 4 ప్రోగ్రాంలో భాగంగా ఏనుగంచిప్రోలు మండలంలో ఇరవై నిరుపేద కుటుంబాలను దత్తత




తీసుకున్నారు.నవాబుపేట నుంచి 4,కొణకంచి నుంచి 9,ముండ్లపాడు నుంచి 9 నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకున్నారు.వారికి సామాజిక,ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందని పారామౌంట్ స్టీల్ చైర్మన్ వెనిగండ్ల సురేష్ తెలిపారు.దత్త కుటుంబాల వారు ప్రభుత్వ నిర్దేశించిన విధంగా వారి కుటుంబంలో విద్యా,కూడు,గూడును మెరుగు పరుచుకుని మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే తెలుగుదేశం లక్ష్యం

### పెనుబల్లి గ్రామంలో 29 లక్షలతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంఖుస్థాపన

### విభేదాలు వీడి గ్రామాభివృద్ధికి పాటు పడండి...మనదంతా ఒకే గ్రూపు.. అదే చంద్రబాబు నాయుడు గ్రూపు

### గత ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు త్వరలోనే ఎత్తివేస్తామని మంత్రి లోకేష్ హామి యిచ్చి వున్నారు

### మంత్రి లోకేష్ ప్రవేశ పెట్టిన ఒన్ క్లాస్ ఒన్ టీచర్ విధానంతో ప్రభుత్వ విద్యా రంగానికి పూర్వ వైభవం...కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**విడవలూరు జూలై 21 సూర్య న్యూస్:** :ఓ వైపు అస్తవ్యస్తంగా వున్న రాష్ట ఆర్థిక పరిస్థితిని సరిదిద్దుకుంటూ.. మరో వైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు సమకూర్చు







కుంటూ సుపరిపాలన అందివ్వడం సిఎం చంద్రబాబు నాయుడు మాత్రమే సాధ్యమని ప్రజా సమస్యల పరిష్కారమే తెలుగుదేశం లక్ష్యం అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆమె సోమవారం నాడు బుచ్చిరెడ్డిపాలెం లోనీ పెనుబల్లి మినగల్లు పంచాయతీలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆమెకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించేందుకు ఇంటింటికెళ్లిన ఆమెకు మహిళలు మంగళ హారతులు పట్టి అభిమానం చాటు కున్నారు. ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలు ఓపిగ్గా వింటూ ఇల్లిల్లూ తిరిగారు. పరిష్కారానికి అవకాశం వున్న సమస్యలను నాయకులును పురమాయించి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. వివిధ సమస్యలకు సంబంధించి ఆమె ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా 29 లక్షలతో పెనుబల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఏ సమస్య వున్నా సంకోచించకుండా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రజల బాగోగులు తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతున్నానన్నారు. విభేదాలు విస్మరించి ఐకమత్యంగా వుంటూ గ్రామాభివృద్ధికి పాటు పడాలని ఆమె కార్యకర్తలకు హితవు పలికారు. గత ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు త్వరలోనే ఎత్తివేస్తామని మంత్రి లోకేష్ హామి యిచ్చి వున్నారన్నారు. ఆడపడుచులా ఆదరించి తన విజయానికి కృషి చేసిన నాయకులు మరియు కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలియచేసారు. పాత, కొత్త నాయకులు పరస్పర సమన్వయంతో విభేదాలు వీడి పని చేయాలని కోరారు. తాను ఎవరి పట్ల వివక్ష పాటించనని మనదంతా చంద్రబాబు నాయడు గ్రూప్ అన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వర్షాలు పడితే బురద మయంగా మారి విద్యార్థులకు అసౌకర్యంగా మారిన పెనుబల్లి హైస్కూల్ ప్లే గ్రౌండ్ లో గ్రావెల్ తోలిస్తానని హామీ యిచ్చారు.విద్యాశాఖ మంత్రి లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ పురోగతి సాధిస్తుందన్నారు. గతంలో నాలుగైదు తరగతులకు ఒకే టీచర్ ఉంటే ఇప్పుడు క్లాస్ కు ఒక టీచర్ నియామకం చేసాక ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదించేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. నాణ్యమైన భోజనం, మరియు విద్యా కిట్లు అందచేసి ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేట్ పాఠశాలతో పోటీ పడేలా అభివృద్ధి చేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వయో వృద్ధుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 1 వ తేది ఆదివారం వస్తే ఒకరోజు ముందే పెన్షన్ పంపిణి చేస్తున్నామన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు వుంటే అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు.అన్నదాత సుఖీభవతో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత బస్సు సోకార్యం కల్పిస్తున్నామన్నారు. త్వరలో పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. స్థానిక నాయకులు ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తల హరికృష్ణ, బిజెపి నాయకులు ఎంపీటీసీ వినయ్ నారాయణ, మహేంద్ర, ఓడ పెంచలయ్య, మినగల్లు సర్పంచ్ పూజిత, స్థానిక నాయకులు రాము, కోటంరెడ్డి శిరీష, %=ఔా% అధికారులు టిడిపి బూత్ కమిటి కన్వీనర్లు క్లస్టర్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# రైల్వే ట్రాక్ వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలి

**బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్**

**మిర్యాలగూడ జూలై 21 సూర్య న్యూస్:** మండలం లో వెంకటాద్రిపాలెం గ్రామ సమీపంలోని ఎఫ్సిఐ రైల్వే ట్రాక్ వద్ద కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మించి రాకపోకల అంతరాయాన్ని నివారించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. రైల్వే ట్రాక్ వద్ద జరిగిన అంతరాయం విషయమై మాట్లాడుతూ ఉదయం 10-30గంటలకు,12 గంటల సమయంలో రెండు సార్లు ట్రాక్ మీదుగా గూడ్స్ వ్యాగన్ వెళ్ళగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు.రెండు సందర్భాల్లోనూ మూడు అత్యవసర అంబులెన్సులు ట్రాక్ ట్రాఫిక్ లో చిక్కుకొని రోగులు ఇబ్బందులకు గురి అయ్యారని చెప్పారు.నిత్యం రద్దీగా వుండే 167 జాతీయ రహదారిపై తక్షణం ఫ్లైఓవర్ నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు.ట్రాక్ పై రైలు రోడ్డు దాటి సందర్భంలో అర గంట వరకు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు.ఇప్పటికైనా రైల్వే అధికారులు,జాతీయ రహదారి నిర్వహణ అధికారులు సమన్వయం చేసుకొని ఎఫ్సిఐ నుండి శ్రీనివాస్ నగర్ వరకు భారీ ఫ్లైఓవర్ నిర్మించి ట్రాఫిక్ అంతరాయం,అంబులెన్స్ లో వచ్చే రోగులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



# భావితరాల భవిష్యత్‌కు.. మొక్కలను నాటుదాం..

**ప్రిన్సిపల్ నాగేశ్వరరావు**

**మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు**

**రుద్రవరం జూలై 21 సూర్య న్యూస్:** భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటేందుకు సిద్ధం కావాలని ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక మోడల్ పాఠశాలలో భారతీయ పకృతి సమాధాన సంఘటన వాసవి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు శివమ్మ, వరలక్ష్మి లు మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మోడల్ పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి విద్యార్థిని విద్యార్థులు తమవంతుగా ఒక్కొక్క మొక్కను పాఠశాల ప్రాంగణంలో నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భావితరాల మనుగడకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ ను బాధ్యతగా తీసుకోవాలని వారు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మత్తు వదలండి మానవ జీవితాన్ని కాపాడుకోండి

**రెండో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు**

**శ్రీశైలం జూలై 21 సూర్య న్యూస్** మండల పరిధిలో ని సున్నిపెంట గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు మత్తు పదార్థాల పై అవగాహన సదస్సును కార్యక్రమాన్ని సోమవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన సీఐ విద్యార్థులకు మత్తు వదలండి మానవ జీవితాన్ని కాపాడు కోండి అనే నినాదంతో అవగాహన కల్పించారు. అదేవిధంగా పొగాకు దుర్వినియోగం పట్ల విద్యార్థులకు పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీ ఆర్.మారెన్న విద్యార్థులు మంచి అలవాట్లు అలవర్చుకొని,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.






# రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**కుటుంబానికి అండగా ఉంటా.. ప్రజా సేవకుడు గురిజాల గోపి**

**మణుగూరు జూలై 21 సూర్య న్యూస్:** గురిజాల గోపి ఆదేశాల మేరకు రేణుక అక్షర మహిళ మండలి నాయకులు అనారోగ్యంతో మృతి చెందిన దొనికేన రాజమౌళి కుటుంబ



సభ్యులను సోమవారం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. గురిజాల గోపి వారి కుమారులకు మనోధైర్యాన్ని కల్పించి నేనున్నాను.. అంటూ అక్షర మహిళ మండలి ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. దశదిన కర్మలకు కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ నాతో పాటు ప్రయాణం చేశారని గోపి గుర్తు చేశారు. అనేక ప్రజా సేవా కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన శ్రీను, ప్రేమ్ కుమార్ లకు అండగా ఉంటానని గోపి తెలిపారు. దింతో కుటుంబ సభ్యులు గురిజాల గోపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, మహిళ సీనియర్ నాయకురాలు ఎండీ షబానా, ఉపాధ్యక్షురాలు బొడ్డు సౌజన్య, జనరల్ సెక్రెటరీ రెడ్డీబోయిన రేణుక, నాంపల్లి రమణ, కన్నారపు వసంత, దేరంగుల సుజాత, భవాని తదితరులు పాల్గొన్నారు.

## నూతన పి.ఏ.సి.ఎస్ చైర్ పర్సన్‌లకు...

# శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయాలి:ఎమ్మెల్యే యార్లగడ్డ

**గన్నవరం జులై 21 సూర్య న్యూస్ :** బాపులపాడు మండల పరిధిలో తెలుగుదేశం పార్టీ తరపున ఇటీవల నూతన పి.ఏ.సి.ఎస్ చైర్మన్ లుగా నియమితులైన వారికి బాపులపాడు మండలం, వేలేరు గ్రామంలో ఉమ్మడి ప్రమాణస్వీకార మహో త్సవ సభను రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాస రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, కె.డి.సి.సి బ్యాంకు సి.ఈ.ఓ శ్యామ్ మనోహర్, హనుమాన్ జంక్షన్ బ్రాంచ్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ రావు హాజరయ్యారు.బాపులపాడు మండలం, వేలేరు గ్రామ చెన్న కేశవ విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా అవిర్నేని భవాని శంకర్, పాలకవర్గ సభ్యులుగా వీరవల్లి రంగారావు, తిరువీధి మరియదాసు, వీరితో పాటుగా కే.డి.సి.సి బ్యాంకు హనుమాన్ జంక్షన్ బ్రాంచి పరిధిలో గల వివిధ గ్రామాల సహకార సంఘాల అధ్యక్షులు బేత సుజాత - ఆరుగొలను, దన్నే దుర్గారావు - కానుమోలు, కొల్లి వెంకట లక్ష్మీనారాయణ - కొయ్యూరు, షాన్ బాషా - మల్లవల్లి, పిడికిటి రాంబాబు - మడిచర్ల, కనకవల్లి శేషగిరిరావు - రంగన్నగూడెం, కలపాల వెంకట శివప్రసాద్ - వీరవల్లి మరియు డైరెక్టర్లు అందరిచేత వేలేరు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గౌరవ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ప్రమాణస్వీకారం చేయించి వారికి





పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గారు మాట్లాడుతూ కృష్ణా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ను దేశంలోనే మొట్ట మొదటి స్థానంలోకి తీసుకెళ్ళానని, అప్పుడు ప్రవేశ పెట్టిన పథకాలన్నీ కూడా రైతు నేస్తం, కర్షక మిత్ర లోన్లు, విజయ లోన్లు మరిన్ని ఇంతకు మునుపు ఇవ్వటం జరిగిందని మరియు రైతులు సహకరించటం వలన కూడా బ్యాంకు మరింత అభివృద్ధి చెందటం జరిగిందని తెలిపారు. అదే విధంగా సొసైటీలు కూడా అభివృద్ధి చెందాలంటే ఇప్పటి నుండే వాటికి అవగాహన కల్పిస్తూ ఏ ఏ లోన్లు రైతులకు అవసరానికి అందచేయాలి, రికవరీ శాతం ఎలా పెంచుకోవాలి అనే అంశాల మీద శాసన సభ్యులు వారు వర్క్ షాపును ఏర్పాటు చెయ్యమని సి.ఈ.ఓ గారికి మరియు జనరల్ మేనేజర్ గారిని కోరడం జరిగింది. గన్నవరం నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి అన్ని సొసైటీలు, బ్రాంచిల పరిధిలో ఈ వర్కు షాపును ఏర్పాటు చెయ్యమని కోరారు. అట్లాగే రైతులకు సకాలంలో లోన్లు, ఎరువులు, రుణాలు మరిన్ని ఇచ్చి సొసైటీ లను మరింత ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లటం కోసం ఎప్పుడూ కృషి చేస్తానని అందరికీ అందుబాటులో ఉంటానని, ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని వారు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, రాష్ట్ర తెలుగుమహిళా కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి, మండల పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పట్టా సురేష్, వేలేరు గ్రామ పార్టీ అధ్యక్షులు కాజా సురేష్ , కార్యదర్శి అంగడాల సీతారామస్వామి, డి.సి.యు.యు వాటర్ యూజర్ అసోసియేషన్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు,వాటర్ యూజర్ అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కూటమి ప్రభుత్వం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనటం జరిగింది.

# తెలుగు గంగ కాలవలో పడ్డ దుప్పి

**మహానంది జూలై 21 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని గాజుల పల్లె గ్రామ సమీపంలోని తెలుగు గంగ కాలవలో దాహార్తి తీర్చుకునేందుకు వచ్చిన దుప్పి సోమవారం ప్రమాదవశాత్తు పడిపోయింది. వెంటనే స్థానికులు అటవీ శాఖ సిబ్బందికి సమాచారం అందజేయడంతో వారు అక్కడికి చేరుకొని తాళ్ల సహాయంతో దుప్పిని బయటికి తీసి, పచ్చర్ల సమీపంలోని అడవి ప్రాంతంలోకి వదిలిపెట్టడానికి తీసుకెళ్లినట్లు అక్కడ స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో దుప్పికి కాళ్లకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం.




## డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి

# ఉపాధ్యాయుల కొరతను తీర్చండి

**- ఆలూరు తాలూకా ఎమ్మెల్యే బి.విరుపాక్షి**

**జిల్లా డీఈఓ శామ్యూల్ పాల్కు కలిసి వినతి పత్రాన్ని సమర్పించిన వైకాపా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**హొళగుంద జూలై 21 సూర్య న్యూస్:** జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత విద్యార్థులను ఎంతగానో వేధిస్తోందని ఆలూరు తాలూకా వైకాపా ఎమ్మెల్యే బి. విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ ను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిందని, అయితే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమైందని, అందులో భాగంగానే డీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేసి పాఠశాలలు తెరిచేలోపు ఉపాధ్యాయులను భర్తీ చేస్తామన్న కూటమి ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి చర్యలు చేయకుండానే పాఠశాలు ప్రారంభించడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని డీఈవో శ్యాముల్ పాల్కు తెలియజేశారు. అయితే ఈ విషయాన్ని గుర్తించి డిఇఓ శామ్యూల్ పాల్ డీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేసి వెంటనే విద్యాశాఖలో తలెత్తిన సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆలూరు నియోజకవర్గం కర్నూలు జిల్లాకు ఎంతో దూరంలో ఉందని, అయితే ప్రస్తుతం ఈ మధ్యకాలంలో జరిగిన బదిలీల వల్ల నియోజకవర్గంలో చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయులంతా బదిలీపై వెళ్లారని, దీంతో చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని అన్నారు. కావున జిల్లా విద్యాధికారి వెంటనే స్పందించి ఉపాధ్యాయుల భర్తీ తొలి పూర్తిచేసి పాఠశాలలో నెలకొన్న సమస్యలను తీర్చాలని ఆయనకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.స్పందించిన డిఇఓ వెంటనే డీఎస్సీ ద్వారా కొత్త ఉపాధ్యాయులు విధులలోకి హాజరవుతారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి, బి.వి.ఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి

# చెక్కుల పంపిణీ

**ఆలూరు (రూరల్) జూలై 21 సూర్య న్యూస్:** నియోజకవర్గం లోని వివిధ మండలాల లోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు సోమవారం తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ముఖ్యమంత్రి



సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాల వివిధ గ్రామాల లబ్ధిదారులకు 6 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సుమారు మొత్తం 5 లక్షల13వేల 904 రూపాయల విలువచేసే చెక్కులను ఆయా గ్రామాల లబ్ధిదారులకు అందించామన్నారు. కూటమి ప్రభుత్వంలో నిరుపేదల సంక్షేమం మరియు అభివృద్ధి ధ్యేయంగా ముందుకు నడుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల లబ్ధిదారులు, మండలాల తెదేపా సీనియర్ నాయకులు కార్యకర్తలు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జీలు బూతులు ఇన్చార్జీలు మరియు వివిధ హోదాలలో ఉన్న తెదేపా అనుబంధ సంస్థ ప్రతినిధులు, టిడిపి టీఎన్ఎస్ఎఫ్ తెలుగు యువత తెదేపా సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ కు ఎంపికైన విద్యార్థిని మేఘనను

# అభినందించిన ఎంఈవో

**పార్వతీపురం జూలై 21 సూర్య న్యూస్ :** బలిజిపేట మండలం భైరిపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న గేదెల మేఘన జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించినట్లు ఎంఈఓ 1 సామల సింహాచలం తెలిపారు.ఇటీవల జరిగిన నవోదయ ప్రవేశ పరీక్ష లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కిల్తంపాలెం జవహర్ నవోదయ విద్యాలయంలో మేఘన ఆరో తరగతిలో సీటు సాధించినట్లు ఎంఈఓ తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన మేఘన ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ,మేఘనను అభినందించారు.



# మద్యం ఇసుక పాలసీలు అడ్డం పెట్టుకుని వేల కోట్లు దోచుకున్నారు

**ఎలా దోచుకోవాలో ముందుగానే ప్లాన్ చేసుకున్న జగన్మోహన్ రెడ్డి**

**దీనిపై కేంద్రప్రభుత్వ దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలి...మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు**

**ఎన్టీఆర్ బ్యూరో 21సూర్య న్యూస్:** ఒక్క అవకాశం అంటూ 2019లో అధికారం వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఎలా దోచుకోవాలో ముందుగానే ప్లాన్ చేసుకొని దానికి తగ్గట్లుగా మద్యం, ఇసుక పాలసీలను నిర్ణయించి వేలాది కోట్ల రూపాయలు దోచుకున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ పరిధిలో ఇబ్రహీంపట్నంలో సొసైటీ ప్రమాణసీ్వకారం సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు సోమవారం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ మద్యం కుంభకోణం సుమారు రూ.3,500 కోట్లు ఉంటుందని ప్రాథమిక అంచనా వేస్తున్నారని కానీ దీనికంటే ఎక్కువ మొత్తంలో దోచుకుని ఉంటారని అభిప్రాయపడ్డారు. అక్రమంగా సంపాదించిన ఈ సొమ్ముతో విదేశాల్లో ఆస్తులను కొనుగోలు చేసి ఉంటారని పేర్కొన్నారు.గడచిన ఎన్నికల్లో ఒక్క మైలవరం నియోజకవర్గంలోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాళ్లు దాదాపు రూ.55 కోట్లకు పైగా ఖర్చు పెట్టారని




వెల్లడించారు. ఇక్కడ పోటీ చేసిన అభ్యర్థి ఒక సామాన్య ఆసామి అన్నారు. నియోజకవర్గంలో ఓటుకు రూ.2వేలకు పైగా చెల్లించి ఇక్కడ ఓట్లను కొనుగోలు చేశారన్నారు. అలాగే ఉమ్మడి కృష్ణా జిల్లాలో గత ఎన్నికల్లో వైసీపీ దాదాపు 300 కోట్లకు పైగానే ఈ విధంగా ఖర్చు పెట్టిందన్నారు. ప్రజలు ఈ విషయాలన్నీ గమనించాలన్నారు.మద్యం కుంభకోణం కారణంగా కల్తీ మద్యాన్ని విక్రయించి దాదాపు వేలాది మంది మృత్యువాత పడ్డారని అన్నారు. ఇన్ని అక్రమాలు చేసి కూడా సాక్షి పత్రికలో పక్కదారి పట్టించే వార్తలు రాస్తున్నారని పేర్కొన్నారు.కూటమి నేతలందరూ ఐక్యమత్యంగా ఉండి 2029లో జగన్ అనే భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ సమావేశాల్లో కూడా ఈ అంశాన్ని లేవనెత్తాలని సూచించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఈడీతో మద్యం, ఇసుక తదితర కుంభకోణాలపై సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా దీనిపై కఠినంగా వ్యవహరించి తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో భక్తుల రద్దీ

**శ్రీశైలం(దేవస్థానం) జులై 21 సూర్య న్యూస్ :** శ్రీశైల క్షేత్రంలో శ్రీ స్వామి అమ్మవార్ల ఆలయాలు సోమవారం భక్తుల రద్దీతో కిటికీటలాడింది. సోమవారం రోజున రెండు





తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధికంగా బారులు తీరారు. శ్రీశైలం ఆలయానికి వచ్చిన భక్తులు వేకువ జామున పాతాళ గంగలో పుణ్య స్నానాలు ఆచరించి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనము కొరకు కంపార్ట్మెంట్, క్యూ లైన్ లో అన్ని భక్తులతో రద్దీగా మారాయి. అలాగే సాధారణ,శీఘ్ర, అతి శీఘ్ర దర్శనం కొరకు ఉదయం నుండి రద్దీ పెరిగి భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి.

# నాయుడుపేటలో ఎలక్ట్రికల్ బైక్ దగ్ధం

**నాయుడుపేట జూలై 21 సూర్య న్యూస్ :** పట్టణంలోని ఎమ్మార్ టైలర్స్ సందులో ఓ ఎలక్ట్రిక్ బైక్ ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి కాలిపోయింది వెంకటేష్ అనే



వాహనదారుడు తన పనిచేసే దుకాణం ముందు వాహనాన్ని నిలిపి దుకాణం లో పనిచేసుకుంటుండగా ఉన్నట్టుండి బ్యాటరీ లో మంటలు వ్యాపించి వాహనం పూర్తిగా దగ్ధమైంది.మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన చుట్టుపక్కల దుకాణదారులు. పూర్తిగా మంటలు ఆరిపోవడంతో ఊపిరి పీల్చుకున్న పట్టణ ప్రజలు.

### గర్భధారణల మధ్య శాశ్వత, తాత్కాలిక పద్ధతుల ద్వారా

# అంతరం పాటించిన వారికి ప్రోత్సాహకాలు మంజూరు

**లక్కీ డిప్ ద్వారా ఎంపిక**

**కర్నూలు జూలై 21 సూర్య న్యూస్:** గర్భధారణల మధ్య తాత్కాలిక, శాశ్వత పద్ధతుల ద్వారా అంతరం పాటించిన వారికి వరల్డ్ పాపులేషన్ డే 2025 సందర్భంగా లక్కీ డిప్



ద్వారా ఎంపిక చేశామని, వీరికి రూ.5000 చొప్పున ప్రోత్సాహకాలు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం లో వరల్డ్ పాపులేషన్ డే 2025 – లక్కీ డిప్ ను నిర్వహించి, లబ్ధిదారులను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భధారణల మధ్య శాశ్వత, తాత్కాలిక పద్ధతుల ద్వారా అంతరం పాటించిన ఆదోని మున్సిపాలిటీ కి చెందిన ఆయేషా బేగం, బి. ఉమా, జి. మాదేవి,ఆలూరు మండలం, పెద్దుత్తూరు గ్రామానికి చెందిన మాలా మహేశ్వరి, కర్నూలు మున్సిపాలిటీ కి చెందిన సుజాత లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని, వీరందరికీ రూ.5000 చొప్పున ప్రోత్సాహకాలు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీఎంహెచ్వో డా.శాంతి కళ తదితరులు పాల్గొన్నారు.

### గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలకు

# ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలి

**చింతలపూడి జూలై 21 సూర్య న్యూస్ :** ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా ఈరోజు చింతలపూడి ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద





అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చింతల పూడి వారి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో అంగన్వాడి యూనియన్ అధ్యక్షులు ఎన్. సరోజినీ యూనియన్ జిల్లా నాయకులు టీ.మాణిక్యం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు చిన్న పిల్లలకు ఆహారం ఆరోగ్యం అందించాలి గాని పోషణ ట్రాక్టర్ యాప్, బాల సంజీవని యాప్ తీసుకొచ్చి లబ్ధిదారులను అంగన్వాడి సెంటర్లకు దూరం చేసే విధానాలు అమలు చేస్తున్నారని, ఈ కేవైసీ చేసి ఫోటో క్యాప్చర్ చేస్తేనే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధనను తొలగించాలని గతంలో వలె లబ్ధిదారులకు సంతకం పెట్టించుకుని సరుకులు ఇవ్వాలని ఎఫ్ ఆర్ ఎస్ యాప్ రద్దు చేయాలని , ప్రభుత్వం అందించే ఫోన్లు సరిగ్గా పని చేయక పోవటం వలన యాప్ల ద్వారా మేము పనిచేయలేక పోతున్నామని పనిచేయని ఫోన్లు తీసుకుని కొత్త ఫోన్లు ఇవ్వాలని అన్నారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు మండల అధ్యక్షులు నత్తా వెంకటేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు పాండురంగారావు లు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ నిర్వహణకు 2021 లో ఫోన్లు ఇచ్చారు 90% ఫోన్లు చెడిపోయాయి అని, యాప్ల నిర్వహణకు కావలసిన నెట్ స్పీడు లేదు వర్కర్స్ కి ఎటువంటి ట్రైనింగు ఇవ్వకుండా గ్రామాల్లో మారుమూల ప్రాంతాల్లో, ఏజెన్సీ ప్రాంతాల్లో అసలు సిగ్నల్ ఏ ఉండట్లేదు అని, దీనివల్ల రాబోయే కాలంలో అంగన్వాడి సెంటర్ కు వచ్చే లబ్ధిదారులు పిల్లలు తగ్గిపోయే ప్రమాదం ఉందని, ఇది ఐ సి డి ఎస్ లక్ష్యానికే విరుద్ధమైనదని, కావున గతంలో వలె సంతకం పెట్టించుకుని సరుకులు ఇవ్వడానికి అనుమతి ఇవ్వాలని మాట్లాడారు. ఈ యొక్క ధర్నా అనంతరం ఇన్చార్జి సిడిపిఓ కి మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ యొక్క ధర్నాకి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ నాయకులు జి. సరళ దేవి, ఫణి వర్ధని, వి.ఈశ్వరి, ఎం.అరుణ, ఎం సత్యవతి,సెక్టార్ నాయకులు, కే. కవిత, పాపా రత్నం, చెన్నకేశ్వరి, శ్యామల, మార్తమ్మ, మేరీ కుమారి, ఏ. అరుణ కుమారి, హేమలత, బాబి, నాయకత్వంలో అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాను విజయవంతం చేయడం జరిగినది.

# మండలంలో భారీ వర్షం

**బంగారమ్మ వాగు పైకి పారుతున్న వర్షపు నీరు**

**రుద్రవరం జూలై 21 సూర్య న్యూస్:** మండలంలో ని అనేక గ్రామాలలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లాయి.ఆదివారం కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు



పొంగి పొర్లడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. కొండ మాయ పల్లి, వెలగలపల్లి గ్రామాల సమీపంలో ఉన్న బంగారమ్మ వంక పొంగి పొర్లడంతో కొన్ని గంటలపాటు రాకపోకలు నిలిచిపోయాయి.పంట భూములు వర్షపు నీటితో తడిసిపోయాయి.రైతులు సాగుచేసిన నారుమల్లు మునిగిపోయాయి.

# కె.డీ.సీ.సీ పథకాలను రైతుల దరికీ చేర్చండి :యార్లగడ్డ

**గన్నవరం జులై 21 సూర్య న్యూస్ :** రైతుల సంక్షేమం కోసం కృష్ణ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ అమలు చేస్తున్న పథకాలను రైతులకు వివరించే బాధ్యతను కొత్తగా నియమితులైన పిఏసిఎస్ చైర్మన్ తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. బాపులపాడు మండలంలో జనసేన నుండి కొత్తగా నియమితులైన బాపూలపాడు గ్రామ, పి. ఎ.సీ.ఎస్. చైర్మెన్ గా వడ్డీ శివ నాగేశ్వరరావు, కాకులపాడు చైర్మెన్ గా యుజ్జవరపు శ్రీనివాసరావు, బిళ్ళనపల్లి చైర్మన్ గా బెజవాడ వాసు, కొత్తపల్లి గ్రామ చైర్మన్ గా వడ్డీ అశోక్, నలుగురి ప్రమాణ స్వీకారోత్సవం హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్డు లోని కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యార్లగడ్డ మాట్లాడుతూ జిల్లా రైతాంగానికి మేలు చేసేందుకు కేడీసీసీ పలు పథకాలను అమలు చేస్తుందని వాటిని పిఎసిఎస్ చైర్మన్లు ఇంటింటికి తిరిగి రైతులకు వివరించాలని కోరారు. తాను కేడిసిసి చైర్మన్






గా సంవత్సరం కాలం పనిచేసిన సమయంలో రైతులకు విరివిగా రుణాలు ఇచ్చేందుకు పలు పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. కేడీసీసీ ద్వారా రైతుల పిల్లలకు విద్య రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని తాను చైర్మన్ గా ఉన్న సమయంలో ప్రవేశపెట్టానని ఈ పథకం ద్వారా ఎంతో మంది విద్యార్థులు నేడు విదేశాలలో చదువుకుంటున్నట్లు గుర్తు చేశారు. కొత్తగా బాధ్యతలు తీసుకున్న చైర్మన్లు రైతులకు తల్లో నాలుకలా మెలుగుతూ వారికి చేరువ కావాలని పిలుపునిచ్చారు. గన్నవరం నియోజకవర్గ పరిధిలోని కొత్తగా నియమితులైన పిఏసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, బ్యాంకు సిబ్బందితో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు మరింత ప్రయోజనం కలిగేలా చేపట్టాల్సిన పథకాలపై చర్చించనున్నట్లు చెప్పారు. కొత్తగా నియమితమైన చైర్మన్ లకు పాలనాపరమైన ఇబ్బందులు ఏమైనా ఎదురైతే నేరుగా తనను సంప్రదించాలని వీరికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో క్షణం ఖాళీ లేకుండా బిజీగా ఉన్నప్పటికీ తన విజయం కోసం హనుమాన్ జంక్షన్ వచ్చి ఎన్నికల ప్రచారం నిర్వహించిన జనసేనాని పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా యార్లగడ్డ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, మండల టిడిపి అధ్యక్షులు దయ్యాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, టిడిపి నాయకులు మూల్పూరి సాయి కళ్యాణి, కొమ్మారెడ్డి రాజేష్, కాటూరి విజయభాస్కర్, బిజెపి నాయకులు మురళీధర్, చీమాట రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేలేరు గ్రామంలో జరిగిన పిఎసిఎస్ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు.

### రూ.3.27 కోట్లతో నిర్మాణం చేపట్టిన మంచినీటి ట్యాంకులకు

# శంకుస్థాపన : ఎమ్మెల్యే బండారు

**రావులపాలెం జూలై 21 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తూ సీసీ రోడ్లు, డ్రైన్లు, తాగునీరు వంటి మౌలిక వసతుల





కల్పనపై దృష్టిపెడుతోందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. దేవరపల్లి, దేవరపల్లి శివారు బాలయోగి పేట, దంగేటి వారి పాలెంలలో ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల నిర్మాణానికి సత్యానందరావు శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు.జాతీయ జలజీవన్ మిషన్ లో భాగంగా రూ.64.90లక్షల అంచనాతో దేవరపల్లి శివారు బాలయోగి పేటలో, రూ.2.02కోట్ల అంచనాతో దేవరపల్లి లే ఔట్ 1 లోనూ, రూ.63.80 లక్షల విలువతో దంగేటివారిపాలెంలో నిర్మించనున్న వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక కోట్లాది రూపాయలతో గ్రామాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయన్నారు.గ్రామంలో నూతంగా నిర్మించిన పలు రోడ్లను ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం

# ఉద్యమిద్దాం - ఎస్ఎఫ్ఐ

**ఆలూరు జూలై 21 సూర్య న్యూస్ :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు



బసవరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అబ్దుల్లా మాట్లాడుతూ శాస్త్రీయమైన విద్యావిధానానికి ఎస్.ఎఫ్.ఐ. పాటుపడుతుందన్నారు. ప్రస్తుత ప్రపంచీకరణ, సరళీకరణ విధానాల నేపథ్యంలో విద్య పేదవానికీ అందని ద్రాక్షగా మారిదన్నారు. విద్య కూడా వ్యాపార సరుకుగా మారిపోయిందని. మార్కెట్ మాయజాలంలో ఇరుక్కుపోయిందన్నారు. సమాజంలో ఎన్ని అసమానతలు ఉన్నాయో అన్నిటిని నేటి విద్యారంగం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందన్నారు. లోతైన పరిశీలన జరపకుండా విద్యారంగాన్ని పరిశీలించినప్పుడు అవకాశాలు పెరిగినట్లు అందరికి విద్య అందుతున్నట్లు కనిపిస్తుందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను గత కొంత కాలంగా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ వాటిని నిర్వీర్యం చేసే విధానంలో భాగంగా జాతీయ విద్యా విధానం -2020 అమలు చేస్తున్నాయన్నారు. ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మైన మాట్లాడుతూ మన రాష్ట్రంలో ప్రభుత్వ విద్య పూర్తిగా నిర్వీర్యమైంది. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాళ్ళు ప్రభుత్వ విద్యలో మార్పులు తెస్తాం అంటూ చెబుతూనే నాశనం చేస్తున్నాయన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యారంగానికి రెడ్ కార్పెట్ పరుస్తూ ప్రభుత్వ విద్యాపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగంగా అవిర్భావించిన సంక్షేమ విద్యారంగం సంక్షోభంలో కూరుకుపోయింది. బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఆకలి కేకలు సమానత్వ స్ఫూర్తిని సూటిగా ప్రశ్నిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లు లక్ష కోట్ల రూపాయలు పేద విద్యార్థిల ఆకలి తీర్చాలేనివిగా ఉండి ఉపయోగం ఏమిటి కోఠారి కమీషన్ సిఫారసులకు అనుగుణంగా వాద్యారంగానికి బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ చాలా సంవత్సరాల నుండి డిమాండ్ చేస్తుందన్నారు. ప్రభుత్వ, సంక్షేమ విద్యారంగానికి ఎస్ఎఫ్ఐ కట్టుబడి ఉన్నదన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ 21 మందితో ఎన్నుకోవడం జరిగింది. కార్యదర్శిగా లక్ష్మీనారాయణ అధ్యక్షుడు బసవరాజు ఉపాధ్యక్షులు గా మణికంఠ,ఉపేంద్ర,రవి నాయక్, సహాయ కార్యదర్శులు గా సురేష్,శ్రీరాము,అశోక్ 13 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఈశ్వర్,మహేష్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

### వసంతవాడ సొసైటీ అధ్యక్షులుగా

# దండు సీతారామరాజు

**ఆత్రేయపురం జూలై 21 సూర్య న్యూస్:** వసంతవాడ సొసైటీ అధ్యక్షులుగా దండు సీతారామరాజు ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం జరిగింది. ఈ



కార్యక్రమానికి కూటమి నాయకులు ముదునూరి వెంకట రాజు, కరటూరి నర సింహారావు, ముల్లపూడి భాస్కరరావు, జుజ్జవరపు హరి బాబు, చిటికెన సత్యనారాయణ, తోటకూర సుబ్బరాజు, దొడ్డపనేని త్రినాధ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులు సమాజానికి స్ఫూర్తి దాతలు : బ్రహ్మశ్రీ చాగంటి

**కాకినాడ బ్యూరో జూలై 21సూర్య న్యూస్:** పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించి అగ్రగామిగా నిలచిన పలువురిని భరద్వాజ సేవా సంఘం ప్రత్యేకంగా సత్కరించింది. ఏ విధమైన సదుపాయాలు లేని విద్యార్థినీ విద్యార్థులు చదువులో ప్రతిభ చూపించడం పట్ల భరద్వాజ సేవా సంఘం నగదు మరియు ప్రశంసా పత్రాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్టూడెంట్స్ ఎథిక్స్ కమిటీ సలహాదారులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా సత్కరించింది. కాకినాడ ఆ కొండ లక్ష్మీస్మారక గోశాల సమావేశ మందిరంలో ఈ విశేష కార్యక్రమం సంఘ అధ్యక్షులు డాక్టర్ ఐ వి రావు వహించారు. అనంతరం డాక్టర్ రావు స్వాగతం ఉపన్యాసం చేస్తూ ప్రతిభ గలిగిన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో మరింతగా విద్యలో రాణించగలరని వీరిని స్ఫూర్తిగా తీసుకొని రానున్న తరం కూడా చదువులో మంచి ప్రతిభ కనబరచాలన్న భావంతో లక్ష్యాలను సాధించేందుకు మా సేవా కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. చదువుకోవడానికి ఏ విధమైన సదుపాయాలు లేనప్పటికీ స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వహిస్తున్న పాఠశాలలో తమ విద్యాభ్యాసం కొనసాగించి పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనపరిచారని అటువంటి వారిలో ఆరుగురిని ఎంపిక చేసి పదివేల రూపాయలు చొప్పున నగదు మరియు ప్రశంసా పత్రాన్ని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశామని విశ్వేశ్వరరావు చెప్పారు. గురుదేవులైన శ్రీ చాగంటి వారి చేతుల మీదుగా పురస్కారం పొందడం అంటే వారిపూర్వజన్మ సుకృతంగా ఆయన అభివర్ణిస్తూ విద్యలో మరింతగా రాణించాలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు బ్రహ్మశ్రీ కోటేశ్వరరావు మాట్లాడుతూ



విద్యార్థులను ప్రోత్సహించడం అందరి బాధ్యతగా భావించాలని అన్నారు. భరద్వాజ సేవా సంఘం ఎంపిక చేసిన విద్యార్థినీ విద్యార్థులు చదువులో ప్రతిభ కనిపించడం నేటి తరానికి ఆదర్శంగానూ మరియు మార్గదర్శకంగానూ ఉంటుందన్నంలో సందేహం లేదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ఈ విద్యార్థులు చదువు అనే సంపద ద్వారా ఎదగాలన్న ఆకాంక్ష కు సేవా సంఘం అండగా నిలవడం గొప్ప విషయం అని భవిష్యత్తులో మంచి స్థానానికి వెళ్ళిన మీరందరూ సమాజానికి తమ వంతు సహాయాన్ని తిరిగి చెల్లించుకోవలసిన అవసరం ఉందని శ్రీ చాగంటి అన్నారు. నేటి విద్యా విధానం పిల్లల్లో సంస్కారం తీసుకొచ్చే విధంగా ఉన్నప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫల మవుతున్నారని అన్నారు. విద్యా విధానానికి పేరు పెట్టిన నగరంగా కాకినాడ ఎంతో గుర్తింపు ఉందని అటువంటి నగరంలో ఇటువంటి సంస్థలు చేస్తేనే సేవలు మరింతగా ప్రోత్సహించే విధంగా ఉందన్నారు. ప్రభుత్వాలు చేస్తున్న కార్యక్రమాలకు సేవా సంఘాలు చేసే కార్యక్రమాలు తోడైతే ఉత్తమ పౌరులను అందించే సమాజం మనం చూడగలమని చాగంటి అభిప్రాయపడ్డారు. తొలుత శ్రీ చాగంటి కోటేశ్వరరావును భరద్వాజ సేవా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు డాక్టర్ ఐ. వి.రావు బృందం ఘనంగా సత్కరించింది. సంఘ కార్యదర్శి ముంజనూరి విశ్వేశ్వర రావు విద్యార్థుల పేర్లను ప్రకటించారు పరివర్తనకు చెందిన చిల్డ్రన్ కేర్ ఇన్స్టిట్యూట్ విద్యార్థి జీవీ సుభాష్ ,ప్రజా విద్యాలయానికి చెందిన డి బి రేఖ, మహర్షి బులుసు సాంబమూర్తి రెసిడెన్షియల్ స్కూల్ కి చెందిన ఎం దివ్య, రెడ్ క్రాస్ రెసిడెన్షియల్ బాయ్స్ హై స్కూల్ కి చెందిన డివి దుర్గా మల్లేశ్వరరావు ,మరియు ఎం శ్రావ్యలకు (బ్లైండ్) 10 వేల రూపాయలు నగదు ప్రశంసా పత్రం అందజేశారు. హైదరాబాదుకు చెందిన బ్రాహ్మణ గ్లోబల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గిరిప్రసాద్ శర్మ అందజేసిన కాలేజీ బ్యాగులు మరియు పుస్తకాలను కూడా చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా ఈ విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు.కార్యక్రమంలో భరద్వాజ సేవా సంఘం కార్యదర్శి ముంజులూరి విశ్వేశ్వర రావు ,కోశాధికారి రంగాభట్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ వాడ్రేవు రవి ,వడ్డిపర్తి మురళి, కే వి ఎస్ సీతారాం ,మండలీక వెంకట శాస్త్రి ,అయ్యగారి వెంకటేష్, దంటు భాస్కరరావు , భారత్ వికాస్ పరిషత్ ఆదిత్య శర్మ ,వల్లూరి కామేశ్వరి బాలాంతరపు ప్రసాద్ ,తోపాటు చాగంటి సత్సంగ కమిటీ అధ్యక్షులు సూర్యనారాయణ ,కార్యదర్శి డి వి రాజు ,గోశాల ట్రస్ట్ చైర్మన్ డి రామకృష్ణ ,కోశాధికారి విజయ్ కుమార్ మరియు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

### వైసిపి నాయకుల విమర్శల పై

# టిడిపి నాయకులు మండిపాటు

### :మండల కన్వీనర్

**హిందూపురం జూలై 21సూర్య న్యూస్ :** నిరంతరం అడుగడుగున అభివృద్ధి బాటలో ప్రతి అడుగు ప్రజల వైపు వేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శ ప్రాంతంగా హిందూపురాన్ని అభివృద్ధి




చేస్తున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలుగుదేశం పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ మండిపడ్డారు. ఆదివారం వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశంలో అ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకుల పై చేసిన విమర్శలకు సోమవారం ఉదయం మండల కన్వీనర్ అభిలాష ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ తో పాటు మాజీ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ సిద్ధార్థ, వీర శేఖర్, రామాంజనమ్మ, మారుతి ప్రసాద్, సిరివరం కిష్టప్ప, సూర్య ప్రకాష్ శ్రీరాములు , మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో ప్రతి వ్యవస్థను నాశనం చేయడమే కాకుండా కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారు అన్నారు. ప్రతి చోట దౌర్జన్యాలు హత్యలు ఆక్రమణలు చేసిన ఘనత వైసీపీకి దక్కుతుందన్నారు. హిందూపురం వైసిపి ఇంచార్జ్ దీపికమ్మ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రావణ కష్టంతో ఐదు సంవత్సరాలు ప్రజలు తల్లడిల్లారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 4వేల వృద్ధాప్య పెన్షన్ చదువుకునే విద్యార్థికి ఎంతమంది ఉన్నా 15000 రూపాయలు అందించమన్నారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సులు కల్పిస్తామని తెలిపారు. హిందూపురం తో పాటు లేపాక్షి మండలం భవిష్యత్తులో పారిశ్రామికవాడగా అభివృద్ధి చేయడమే కాకుండా విద్యావంతులకు ఉద్యోగాలు పరోక్షంగా ఉపాధి కల్పించడం కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ తన సొంత నిధులతో కూడా విద్య ఆరోగ్యం పట్ల ఎంతో ఖర్చు చేసి ఎప్పటికప్పుడు బాసటగా నిలవడమే కాకుండా నియోజకవర్గం నలుగురు సహాయకులు పెట్టి సేవలందించడం జరుగుతుందన్నారు. మద్యం కేసులో అరెస్ట్ అయిన ఎంపీ మిథున్ రెడ్డి గత వైసీపీ ప్రభుత్వంలో కోట్లాది రూపాయల కొల్లగొట్టారని ఆయన అక్రమాలు అవినీతి దౌర్జన్యాలు చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యని ఆయన జీవితమంతా దోపిడీ సంపాదనకే సరిపోయిందన్నారు. కచ్చితంగా మద్యం కేసులో ఉన్న ఆలీబాబా 48 మంది దొంగలు తో పాటు ఈ ముఠాకి అధ్యక్షుడైన పులివెందుల ఎమ్మెల్యేలను కూడా విచారించడం జరుగుతుందన్నారు. పురం వైసిపి నాయకులు ఆరోపణలు మాని వారిలో ఉన్న వర్గాలు సరిదిద్దుకుంటే బాగుంటుందని టిడిపి నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరిగా మందపల్లి పార్వతీ దేవి

### ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట జూలై 21 సూర్య న్యూస్** ప్రముఖ పుణ్యక్షేత్రం మందపల్లి శ్రీ మందేశ్వర స్వామి వారి ఆలయంలో పార్వతీ అమ్మవారు సోమవారం శాకాంబరి అలంకరణలో



దర్శనమిచ్చారు. వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి అమ్మవారికి వచ్చిన ఆషాఢ సారె సమర్పణ కార్యక్రమంలో కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పండ్లు, కూరగాయలు సమర్పించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేదా ఆశీర్వాదం మరియు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో సురేష్,చింతం కృష్ణ, సిద్ధంశెట్టి సత్యనారాయణ, శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బస్సులో నుండి జారిపడి ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు

**సీతారామపురం జులై 21 సూర్య న్యూస్ :** ఆర్టీసీ బస్సులో నుండి జారిపడి వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన ఘటన సోమవారం సీతారామపురం మండలంలోని



నారాయనమ్మపేట గ్రామం వద్ద చోటు చేసుకుంది. సీతారామపురం నుండి పోరుమామిళ్లకి వెళ్లే ఆర్టీసీ బస్సులో నారాయణమ్మపేట గ్రామానికి చెందిన రోశయ్య అనే వ్యక్తి నారాయణప్ప పేట గ్రామం వద్ద ఆర్టీసీ బస్సులో ఎక్కాడు. అప్పటికే బస్సు ప్రయాణికులతో నిండింది. బస్సు ఎక్కిన రోశయ్య కూర్చునేందుకు సీట్లు ఖాళీగా లేకపోవడంతో బస్సు డోర్ వద్ద నిలుచుని ప్రయాణం చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా బస్సులో నుండి జారి రోడ్డు పై పడ్డాడు. వెంటనే అంబులెన్స్ లో పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

## మాన్యం భూముల కౌలు వేలం

### వేలం పాటలు నిర్వహిస్తున్న దేవదాయ శాఖ అధికారులు

**రుద్రవరం జూలై 21 సూర్య న్యూస్:** మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో దేవాలయ భూముల కౌలు వేలంపాటలను నిర్వహించడం జరిగిందని కార్యనిర్వహణ అధికారి



రామాంజనేయ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల మేరకు శ్రీ ఈశ్వర, శ్రీరామ, ఆంజనేయ, ఈశ్వరమ్మ స్వామి ఆలయాలకు సంబంధించిన భూములకు వేలంపాటలు నిర్వహించగా 3 లక్షల 42 వేలు రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ వేలం పాటలో జూనియర్ అసిస్టెంట్ శివ, గ్రామ నాయకులు నారాయణరెడ్డి , నరసింహారెడ్డి, రమణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రజకుల ఆత్మీయ సమ్మేళనం

**యాడికి జులై 21 సూర్య న్యూస్ :** మండలం లోని నిట్టూరు గ్రామంలో రజకుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ సి. సావిత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె అధ్యక్షతన గ్రామ రజకుల సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. దోబీ ఘాట్ నిర్మాణం, శుభ్రమైన నీటి వసతి, శౌచాలయాల అవసరం స్పష్టంగా ప్రస్తావించబడింది. రజక భవనం నిర్మాణానికి ప్రభుత్వ సహాయం కోరేలా నిర్ణయం తీసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఎత్తిచూపి చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు. మహిళలు, యువత, వృద్ధులు కూడా పాల్గొనడం విశేషం. రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనే యులు మాట్లాడుతూ ఇది నిట్టూరులో జరిగిన మొట్టమొదటి రజక







సమావేశంగా చరిత్రలో నిలిచింది. ఘనంగా నిర్వహించిన ఈ సమావేశం గ్రామంలో మంచి ఆదరణ పొందింది. సమాజం ఐక్యతను చాటిచెప్పే వేళగా ఈ సభ నిలిచింది. రజకుల అభివృద్ధికి ఇది ఒక మంచి ఆరంభం కావచ్చని నాయకులు అభిప్రాయపడుతూ ప్రభుత్వ స్థాయిలో సమస్యలు పరిష్కరించేందుకు నడుం బిగిస్తామన్నారు. సమావేశంలో ఈశ్వరయ్య, రవి, రాముడు, సురేష్, నాగేష్, సుబ్బరాయుడు, యల్లప్ప, రామక్రిష్ణ,నాగముని, రాజశేఖర్, కృష్ణ పాల్గొన్నారు.

### మున్సిపాలిటీ స్వీపర్లకు 36 జీవో ప్రకారం

## జీతాలు చెల్లించాలి

**చింతలపూడి జూలై 21 సూర్య న్యూస్ :** సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంయుక్తంగా చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ కి సమ్మె నోటీసు ఇవ్వడం





జరిగింది. గత నాలుగున్నర సంవత్సరాల నుండి చింతలపూడి నగర పంచాయతీ గా మార్పు చెందిన దగ్గర నుండి నగర పంచాయతీ పారిశుధ్య కార్మికులకు జీవోల ప్రకారం జీతాలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్న చింతలపూడి నగర పంచాయతీకి పారిశుధ్య కార్మికులు సమ్మె నోటిస్ అందజేయడం జరిగింది. జీవో లు ప్రకారం జీతాలు చెల్లించకపోవడంచే గత నాలుగున్నర సంవత్సరాల నుండి ఒక్కొక్క పారిశుధ్య కార్మికుడు రెండున్నర లక్షల రూపాయలు నష్టపోయారని అనేకమంది కమిషనర్లు మారిన పారిశుధ్య కార్మికుల బ్రతుకులు అధ్వానంగానే ఉన్నాయని 21,000 రూపాయలు ఇవ్వవలసిన మాకు 15,వేల రూపాయలు మాత్రమే చెల్లించటం వలన తమ కుటుంబాల ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెలగాడి అనురాధ,ఎం. కమల కుమారి, వి. పద్మ, బాలు, తదితరులు తమ ఆవేదన వెలపుచ్చారు. స్వీపర్లకు 21,000 జీతం ఇవ్వకపోతే చింతలపూడి నగర్ పంచాయతీలో సమ్మె చేయడానికి వెనకాడ బోమని, ఏఐటియుసి జిల్లా నాయకులు తుర్లపాటి బాబు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నత్తా వెంకటేశ్వర రావు డిమాండ్ చేశారు. అనంతరం సమ్మె నోటీసును కమిషనర్ ఏ. రాంబాబుకు సంయుక్త సంఘాలు అందజేశాయి. ఈ ధర్నా కార్యక్రమంలో టి. వల్లి,వి. రాము, వంశి, చిన్నయ్య, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ ప్రజలకు నీటి సమస్య లేకుండా

## చూసుకుంటాం

### గ్రామ సర్పంచ్ మల్లమ్మ, పంచాయతీ కార్యదర్శి సిసింద్రీ

**చిప్పగిరి జూలై 21 సూర్య న్యూస్ :** గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూసుకుంటామని నగరడోన గ్రామ సర్పంచ్ మల్లమ్మ మరియు పంచాయతీ కార్యదర్శి






సిసింద్రీ అన్నారు. సోమ వారం మండల పరిధిలోని నగరడోన గ్రామంలో నూతన సచివాలయం నుండి గ్రామంలోకి తాగు నీటి సమస్య తీర్చడం కోసం నూతన పైపులైను గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నందువల్ల గ్రామపంచాయతీ నిధులతో కొత్త పైపులైన్ను వేస్తున్నట్టు తెలిపారు. ఈ పైప్ లైన్ ను గ్రామ నూతన సచివాలయం నుండి పైన ట్యాంక్ వరకు ఏర్పాటు చేస్తున్నట్లు, గ్రామ ప్రజలకు ఎటువంటి నీటి సమస్య లేకుండా చూసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భర్త నాగేంద్ర పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు

**మంత్రాలయం జూలై 21 సూర్య న్యూస్ :** అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ యువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి, రాజారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మంత్రాలయం లో ని రామచంద్రనగర్, రాఘవేంద్రపురం కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమ నిర్వహించారు. ఆయనకు ముందుగా గ్రామ నాయకులు వరదరాజు



, ఎంపిటిసి బోయ వెంకటేష్ , కమ్మరి నరసింహ స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు కరపత్రాలు అందించి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆర్ లక్ష్మయ్య ,మంచాల సొసైటీ సంఘం డైరెక్టర్ డిసి తిమ్మప్ప , బెస్త పవన్ కుమార్ , బావిగడ్డ రాఘన్న , రవి ,గోవిందు,రమేష్ , తదితరులు ఉన్నారు.

## రైతు సేవల పట్ల అధికారుల నిర్లక్ష్యం..!

### తెరుచుకోని రైతు సేవా కేంద్రం

**రుద్రవరం జూలై 21 సూర్య న్యూస్:** వ్యవసాయ రైతుల సమస్యల పరిష్కారానికై వారికి సూచనలను, సలహాలను ఇచ్చేందుకు ప్రభుత్వం గ్రామ స్థాయిలలో రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి అక్కడ సిబ్బందిని ఏర్పాటు చేసింది. అందుకు విరుద్ధంగా రైతు సేవా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది రైతు సేవల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు మండలంలో వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో ఉన్న




రైతు సేవా కేంద్రం సోమవారం తలుపులు తెరుచుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయాన్ని మండల స్థాయి అధికారులకు చెబితే ఆళ్లగడ్డ లో మీటింగుకు వెళ్లారని చెప్పి ,కొద్ది సేపటికి మీటింగుకు వెళ్లలేదు సచివాలయంలోనే ఉన్నారు మీ పనులను చేయించుకోండని చెబుతుంటే ఆశ్చర్యమేస్తుందని గ్రామస్తులు తెలిపారు. రైతు సేవ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వారు ఇక్కడ ఉన్నాడా లేదా అనే విషయం మండల స్థాయి అధికారులకే తెలియక పోతే ఇక్కడ ఉన్న అధికారి రైతులకు ఏమి సేవ చేస్తారు. వారి సమస్యలను ఎలా పరిష్కరిస్తారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ స్థాయిలోనే ఉంటూ రైతులకు సేవ చేసినందుకు గాను ప్రభుత్వం నెలకు వేలకు వేలు జీతాలను అందిస్తుంది. రైతు సేవల పట్ల విధులను సక్రమంగా నిర్వర్తించకుండా వేలకు వేలు తీసుకుంటున్న నిర్లక్ష్యపు అధికారుల పైన ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు వ్యవసాయ రైతులు కోరారు.

## వాడపల్లి నుండి మందపల్లి పార్వతి అమ్మవారికి ఆషాఢం సారే

**ఆత్రేయపురం జూలై 21 సూర్య న్యూస్:** వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి మందపల్లి పార్వతి దేవికి ఆషాడ మాసం సారెను అందజేశారు అధికారులు. వాడపల్లి డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వాధికారి నల్లం సూర్యచక్రధర రావు ఆధ్వర్యంలో మందపల్లి గ్రామంలో శ్రీ మందేశ్వర శనేశ్వర స్వామి వారి ఆలయంలో కొలువున్న శ్రీ పార్వతి అమ్మవారికి చీరా, సారే ను తీసుకెళ్లినట్లు ఆల ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం సూపరింటెంట్ పులపర్తి రాంబాబు ,



సీనియర్ అసిస్టెంట్ మేడిద రామచంద్ర కుమార్ , ఆలయ అర్చకులు, సిబ్బంది చీర సారే ను నయనతారాలతో అత్యంత వైభవంగా అమ్మవారి ఆలయంలో అందజేయగా, మందపల్లి ఆలయ ముఖ ద్వారం వద్ద శ్రీ మందేశ్వర శనేశ్వర స్వామి వారి కార్య నిర్వాణ అధికారి డి సురేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులు బాజా భజంత్రాలతో స్వాగతం పలికారు.

# అక్రమ విదేశీ క్రిప్టోకరెన్సీ ప్లాట్‌ఫామ్‌లపై కేంద్ర ప్రభుత్వ చర్యలు

**ఏలూరు జులై 21సూర్య న్యూస్:** ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ వర్చువల్ అసెట్ సర్వీస్ ప్రొవైడర్ల వివరాలను నమోదు చేస్తుందని, నిబంధనలు అతిక్రమిస్తే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. అక్రమ విదేశీ క్రిప్టోకరెన్సీ ప్లాట్‌ఫామ్‌లపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా లోక్ సభలో సోమవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం భారతదేశంలో క్రిప్టోకరెన్సీలు లేదా వర్చువల్ ఆస్తులు నియంత్రణలో లేవని, ఈ కారణంగా ఏ ప్లాట్‌ఫామ్




చట్టబద్ధమో చట్టవిరుద్ధమో అనే అంశం స్పష్టంగా నిర్ణయించబడలేదని, నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వేదికలను గుర్తించి, చర్యలు తీసుకోవడంలో ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ క్రియాశీలకంగా వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి బదిలిచ్చారు. అలాగే 2022 ఆర్థిక చట్టం ద్వారా ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194%ా%ని ప్రవేశపెట్టి, వర్చువల్ డిజిటల్ ఆస్తుల బదిలీపై 1% పన్ను మినహాయింపు విధించడం జరిగిందని, ఇది ఆఫ్‌షోర్ ఎంటిటీలపై కూడా వర్తిస్తుందని, క్రిప్టో ఆస్తుల వినియోగంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పలుమార్లు హెచ్చరికలు, సలహాలు జారీ చేసిందని, వినియోగదారులు, హోల్డర్లు, వ్యాపారులు ఈ క్రిప్టో కరెన్సీల వలన ఎదుర్కొనే ఆర్థిక, ఆపరేషనల్, చట్టపరమైన, భద్రతా నష్టాలపై అవగాహన కల్పించే ప్రకటనలు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేస్తుందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో

# ఆర్థిక సహాయం

**తాళ్ళపూడి జూలై 21 సూర్య న్యూస్ :** ఇటీవల భర్త మరణించి, కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి, కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతూ కుమార్తెను చదివించటానికి ఇబ్బంది



పడుతున్న సూరయ్యపేట గ్రామ వాసి కడిమి సౌదామినికి ఆసరాగా మానవత సేవా సంస్థ తరపున 6 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనదని సంస్థ అధ్యక్షుడు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. కష్టాలు, కన్నీలు ఉన్నచోట మానవత ఆఘమేఘాలపై వాలిపోతుందని, కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటిబొట్టునైనా తుడవడమే సంస్థ ధ్యేయమని అన్నారు. ఫౌండర్ రామచంద్రారెడ్డి వారి ఆశయాల మేరకు విద్య, వైద్యం విషయంలో సంస్థ అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని తెలిపారు. సంస్థ జిల్లా కన్వీనర్ వాసిబోయిన చంద్రయ్య మాట్లాడుతూ రాబోవు రెండు నెలలు సభ్యత్వాల టైమ్ కాబట్టి మానవతావాదులు స్పందించి సంస్థకు రూ.600 సభ్యత్వం ఇచ్చి సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సంస్థ చైర్మన్ సింహాద్రి జనార్ధనరావు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సంస్థ తరపున సాయం చేయడానికి ఎపుడూ ముందుంటామని, మానవతావాదులు స్పందించి సౌదామిని కుటుంబాన్ని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సనపల రాజశేఖర్, అప్పన వీరహనుమంతరావు, పెమ్మాడి దుర్గాప్రసాద్, తలారి రామ్మోహనరావు, సాయన సుబ్బారావు, బారనాల శంకర్, అంకెం సురేష్, చెరకు ఆంజనేయులు, దుగ్గిరాల సూర్యనారాయణ, అడదాడి వెంకటేష్, గోళ్ల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పదవులు అలంకరించడం అలంకార ప్రయానికి కాదు

# అభివృద్ధి చేసి చూపించాలి : తోట నరసింహం

**అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ నేను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట జూలై 21సూర్య న్యూస్:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న తోట నరసింహం నిన్న తోట నరసింహం విలేకరుల సమావేశంలో మాట్లాడిన అంశాలపై వివరణ ఇచ్చారు. ముఖ్యంగా తను చేసిన ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీ, పార్లమెంట్ ఫ్లోర్ లీడర్, జిల్లా



కాంగ్రెస్ అధ్యక్షులు అంటూ సంబోధించుకుంటున్నాడు తప్ప వాటి వల్ల ఈ ప్రాంతానికి ఏ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చా రో తెలియజేయాలని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ముఖ్యంగా 2014 ఎన్నికల్లో వైయస్సార్సీపి తరఫున గెలిచి తెలుగుదేశం పార్టీలో నియోజకవర్గ అభివృద్ధి కోసం మారడం జరిగిందని అప్పుడు నాతో పోటే ఎంపీగా తెలుగుదేశం పార్టీలో నరసింహం కొనసాగుతున్నారని ఎంపీగా నాకు ఏమాత్రం సహకారం అందివ్వలేదని జగ్గంపేట నియోజకవర్గం 350 కోట్ల రూపాయలతో మల్లవరం ఎత్తిపోతల పథకం, రింగ్ రోడ్డు, సామర్లకోట గోకవరం రోడ్డు, కిర్లంపూడి సామర్లకోట రోడ్డు ఈ మూడు రోడ్లు పూర్తి చేస్తే ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని కానీ అప్పటి ఎంపీగా ఉన్న తోట నరసింహం రాజుపాలెం రామవరం రోడ్డు అడిగాడు గాని దానిపై దృష్టి పెట్టక బాధ్యత లేక ఎక్కడికి పోయిందో తెలియదని అన్నారు. ఇప్పటికీ ఆ రోడ్డు పరిస్థితి ఎలా ఉందో మీ అందరికీ తెలిసిన విషయంకదా అని అన్నారు. ఆ రోడ్లో రామవరం లో పెద్ద పెద్ద గుంతలు ఉంటే వాటిని గ్రావెల్ బూడిదతో పోర్చుటం జరిగిందని నువ్వు రోజు ఆ రోడ్డు మీద వస్తున్నావ్ ఒక్కసారైనా దృష్టి పెట్టావని అడిగారు. మోడల్ డిగ్రీ కాలేజ్ తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నాం ఎక్కడో జగ్గంపేటకు ఐదు కిలోమీటర్లు దూరంలో ఉన్న అటవీ ప్రాంతం జటాత్రి కొండపై 25 సెంట్లు శంకుస్థాపన చేసి విద్యార్థులు విద్యార్థినులు వెళ్లడానికి అవకాశం లేని ప్రాంతం కావడంతో అప్పటి జగ్గంపేట వైస్ ప్రెసిడెంట్ కోర్టుకు వెళ్లి దాన్ని నిలుపుదల చేయటంతో మళ్లీ జగ్గంపేట నడిబొడ్డులో సర్వాంగ సుందరంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో శంకుస్థాపన చేయటమే కాకుండా ఒక సంవత్సరంలో పూర్తి చేసి మళ్లీ ఆయనతోనే ప్రారంభించడం జరిగిందని అన్నారు. మంత్రి పదవి చేసేదని గొప్పగా చెప్పుకుంటున్నాడు ఆ శాఖకు సంబంధించిన రిజిస్టర్ కార్యాలయం కూడా నిర్మించలేని స్థితిలో ఆయన మంత్రి పదవి వెలగబెట్టా అన్నారు. పుష్కర ఎత్తిపోతల పథకానికి 63 వేల ఎకరాల ఆయకట్టుకు సంబంధించి తాళ్లూరు, రాజపూడి, య ర్రంపాలెం, బొర్రంపాలెం లిఫ్ట్ లను ఏర్పాటు చేసుకున్నామని తెలియజేశారు. టిడిపి ప్రభుత్వం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తే తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి రైతు పక్షపాతిగా నిధులు కేటాయించారని దీంట్లో నీ పనోడితనం ఏమీ లేదని ఎమ్మెల్యే అన్నారు. మల్లవరం ఎత్తిపోతల పథకానికి 130 కోట్ల కేటాయించి 20 శాతం పనులు పూర్తి చేస్తే దానిని జగన్ రెడ్డి పక్కన పెట్టినప్పుడు నువ్వు గత ప్రభుత్వంలో రెండు సంవత్సరాలు ఇన్చార్జిగా పని చేశావు అప్పుడు జగన్మోహన్ రెడ్డి ని అడిగి మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని ఎందుకు అనిపించలేదు నీకు అని ప్రశ్నించారు. అప్పటి ఎమ్మెల్యే చేతగాని వాడిగా ఉన్నాడు కాబట్టే నిన్ను ఇన్చార్జి చేశారని చెప్పుకున్నావు కదా మరి నీకు ఆ ఎత్తిపోతల పథకం కనపడలేదా అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నేను శాసనసభ్యులు అయిన తర్వాత అభివృద్ధి సంక్షేమం మీద దృష్టి పెట్టానని నియోజకవర్గం లోని నాలుగు మండలాల అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించుకున్నానని వాటి దస్త్రాలను విలేకరులకు చూపించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని కత్తిపూడి కాకినాడ, సామర్లకోట, గోకవరం ప్రత్తిపాడు సామర్లకోట, ఇలా నియోజవర్గంలోని నేషనల్ హైవే కన్వర్టివిటీ లను కలుపుతూ ఒక రింగ్ రోడ్డు కూడా ఏర్పాటు చేయడానికి కేంద్రమంత్రి ఘట్కారి గారిని కలవడం జరిగిందని దానికి సంబంధించిన వివరాలను కూడా విలేకరులకు చూపించారు. అక్టోబర్ నుండి ఈ ప్రాజెక్టు కూడా మొదలవుతుందని అన్నారు. వీటన్నిటి పైన బహిరంగ చర్చకు నువ్వు సిద్ధమా అంటూ ఆయన పలు ప్రశ్నలు అందించారు. ప్రజా క్షేత్రం ఉంటూ ప్రజలకు అభివృద్ధి సంక్షేమం చేయటమే లక్ష్యంగా పనిచేయాలని పదవులను అలంకారప్రాయంగా అలంకరించి నేను ఇన్ని పదవులు అనుభవించాలని చెప్పుకోవడం తప్ప వాటి వల్ల ఈ ప్రాంతానికి మేలు జరిగిందో తెలియజేయాలని జ్యోతుల నెహ్రూ అభివృద్ధి చేయటానికే పార్టీలు మారిన పదవులు అలంకరించిన ప్రజల కోసమే పని చేస్తానని అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ గా జ్యోతుల నెహ్రూ ఎప్పుడో కొనసాగుతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, జనసేన నాయకులు ఉలిసి ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసీలకు రిజర్వేషన్ ఇచ్చిన తరువాతేనే

# ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్ట్ లు భర్తీ చేయాలి

**మెగా డి ఎస్ సి నుండి ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్టులు మినహాయించాలి...గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు అప్పలనరస**

**పాడేరు జూలై 21సూర్య న్యూస్ :** ఆదివాసులకు వంద శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తరువాతనే ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్టులు భర్తీ చేయాలనీ ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నరస ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాడేరు ఐ టి డి. ఏ వద్ద ఆదివాసీడి ఎస్ సి సాధన కమిటీ ,ఆదివాసీ నిరుద్యోగుల సంఘం అధ్యర్యంలో అభ్యర్థులు, నిరుద్యోగులు 48 గంటల ధర్నా ను ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ డి ఎస్ సి సాధన కమిటీ ఉద్యమం తో ఏజెన్సీలో స్థానిక ఆదివాసులకే ఉపాధ్యాయ, ఉద్యోగాలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారనీ కానీ ఆచరణ లో జాప్యం కావడం వల్ల వేలాది మంది ఆదివాసి నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందాని ఆవేదన వ్యక్తం చేశారు.మెగా డిఎస్సీలో ప్రకటించిన ఏజెన్సి ప్రాంత ఉపాద్యాయ పోస్టులను స్థానిక ఎస్టి అభ్యర్థులతో భర్తీ చేయాలనీ, ఉద్యోగ నియామకాల చట్టం చేయాలన్న ఆదివాసుల డిమాండ్ నెరవేర్చిన తరువాతనే టీచర్స్ పోస్టులు జివో నంబర్ 3 రద్దు అనంతరం ఏజెన్సీలో పునరుద్ధరణ కోసం ఆదివాసీ గిరిజన సంఘం సుప్రీం కోర్ట్ లో రివ్యూ పిటిషన్ దాఖాలు చేశామని,



ప్రభుత్వం సక్రమంగా న్యాయపరమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల కొట్టేసిందని తెలిపారు.గత నాలుగున్నర ఏళ్లుగా ఆదివాసీ స్పెషల్ డి ఎస్ సి సాధన కమిటీ పోరాడుతుందని, రాష్ట్ర గిరిజన మంత్రి, సి. ఎం. ఓ ఆఫీస్ తో నిర్వహించిన చర్చలు అనంతరం నూరు శాతం ఉద్యోగ,ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పిస్తామని సి. ఎం ప్రకటించారాని, కానీ మెగా డి ఎస్ సి లో అమలుకు ఉత్తర్వులు జారీ చేయకపోవడం వల్ల వేలాది మంది టీచర్స్ ఉద్యోగ కోల్పోయి నిరుద్యోగులలగా మిగిలిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశం లో అరవై శాతం మార్క్ తో రిజర్వేషన్ దాటేసిందని ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే కోర్ట్ పేరు చెప్పడం సరికదాని అన్నారు. ఆదివాసీ స్పెషల్ డి ఎస్ సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ ఎస్. ధర్మన్న పడాల్ మాట్లాడుతూ 50 శాతం క్యాప్ పాలసీ ఆంధ్రప్రదేశ్ లో ఎప్పుడో దాటిపోయాయని, రాష్ట్రంలో ప్రస్తుత రిజర్వేషన్లు 59.5 శాతంకు జనాభా ఆధారిత కోటా విషయానికి వస్తే, షెడ్యూల్ ప్రాంతంలో జనాభా ఆధారిత రిజర్వేషన్లకు తావులేదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సాగిన సత్యనారాయణ ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కోకన్వీనర్ రాధాకృష్ణ భాను సిహెచ్ రావు డి ఎల్ వో నాయకులు కే కొత్తయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తీక్ నాయకులు చిన్నారావ్ మహిళా సంఘం నాయకురాలు హైమావతి స్వరూప డీఎస్సీ అభ్యర్థులు ఎం భవాని ,వి చిన్న తల్లి, కృష్ణం పాడల్, శంకర్ రాజం నాయుడు ప్రవీణ్ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### ప్రక్కిలంక మావుళ్ళమ్మ తల్లికి...

# ఘనంగా ఆషాఢ సారే

**తాళ్ళపూడి జూలై 21 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని ప్రక్కిలంక గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి కి గ్రామ మహిళల ఆధ్వర్యంలో





కౌతారపు. విశ్వనాథ శర్మ అర్చకత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పుణ్య కార్యక్రమానికి వందల సంఖ్యలో మహిళలు తరలివచ్చి అమ్మవారికి 108 రకాల సారెను అత్యంత వైభవోపేతంగా వేదమంత్రాలతో సమర్పించారు. డప్పు వాయిద్యాలతో యువకులు బాణసంచా కాల్చుకుంటూ గ్రామంలో ఊరేగింపుగా సారే కు చత్రాలు పట్టి అమ్మవారికి పుట్టింటివారు ముళ్ళ వారు అత్తింటి వారు సామన వారు కుంకుమ పూజలు నిర్వహించి అనంతరం సారెను సమర్పించడం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు గుడికి పోటెత్తడంతో అంగరంగ వైభవంగా కార్యక్రమం జరిగింది. గ్రామ మహిళలు మాట్లాడుతూ మావూరి పెద్ద ఆడపడుచు అయిన మావుళ్ళమ్మకు గ్రామంలో తొలిసారిగ సారే సమర్పించుకునే క్రమంలో అనేక రకాల పిండి వంటలు, స్వీట్లు, పువ్వులు, పళ్ళు సమర్పించి భక్తి శ్రద్ధలతో పూజించుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని భక్తులు అన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి ఎంతగానో సహకరించారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కమిటీ వారు మాట్లాడుతూ గ్రామ దేవత పెద్ద ఆడపడుచుకు మా గ్రామ ఆడపడుచులు అందరూ నిండు నూరేళ్ళు పసుపు కుంకుమలతో వర్ధిల్లాలి అనే సంకల్పంతో ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరగడానికి తమవంతు సహకారం అందించడం జరిగినది అని తెలిపారు. అమ్మకు తొలి సారే ఇంత ఘనంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# వైసీపీ నుండి జనసేన పార్టీలోకి చేరికలు

**కొత్తపేట జూలై 21 సూర్య న్యూస్:** నియోజకవర్గం లోని వాడపాలెంలో బండారు శ్రీనివాస్ గారి కార్యాలయం వద్ద గురువారం సాయంత్రం అంబటి పరమేశ్వరరావు గారు జనసేన పార్టీలో చేరడం జరిగింది. వారి ఆధ్వర్యంలో %దీజ, ాజ% సామాజికవర్గాలు నుండి పలువురు నేతలు బీర వినయ్, పెచ్చేటి శ్రీనివాసరావు, కొల్లపు సందీప్ కుమార్, యాంద్ర దుర్గాప్రసాద్, కంఠంశెట్టి లక్ష్మణరావు, దుగ్గిశెట్టి శ్రీను లకి నియోజకవర్గ



ఇంచార్జి బండారు శ్రీనివాస్ గారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొక్కా ఆదినారాయణ, మండల అధ్యక్షులు కంఠంశెట్టి చంటి, పలివెల సొసైటీ చైర్మన్ తులా రాజు, కొత్తపేట అధ్యక్షులు చోడపనేడి ఉమామహేశ్వరరావు, సలాది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### గిరిజనుల మనోభావాలను గౌరవిస్తూ రద్దు అయినా జీఓ నెం.3పై

# కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయం

**రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు జూలై 21 సూర్య న్యూస్:** పాడేరు కేంద్రంలో జీవో నెం.3 పై రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విలేకర్ల సమావేశంలో ఏర్పాటు చేసి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోనే గిరిజనులకు మేలు జరుగుతుందని గతంలో జీవో నెం. 275 ను అమలు చేసింది టీడీపీ ప్రభుత్వమని ప్రత్యేకంగా గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం జిఓ నెంబర్.3 తీసుకొచ్చి



ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత టీడీపి ప్రభుత్వానిదని వైసీపీ ప్రభుత్వం జీవో నెం.3 పై కనీసం సుప్రీం కోర్ట్ కి వెళ్లలేని దుస్థితి ఏర్పడిందని గిరిజనుల మనోభావాలను గౌరవిస్తూ ఎన్నడూ లేని విధంగా జీవో నెం.3పై కూటమి ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన మాట ప్రకారం జీవో నెం.3 పై వర్క్ షాప్ పెట్టి గిరిజనుల మనో భావాలను గౌరవించ్చిందని రద్దు అయినా జిఓ నెం.3పై కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంటుందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆశభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్ మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్,టీడీపీ నాయకులు బుక్క జగదీశ్, కిల్లో లైకోన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సారు.. రెవెన్యూ డిపార్ట్మెంట్లో జరుగుతున్న అవినీతి అరికట్టండి

### పొలిటికల్ నియామకాలకు అవకాశం ఇవ్వకండి...రైతులు సామాన్య ప్రజలను కాపాడండి

### ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్

**కర్నూలు ( కలెక్టరేట్) జులై21సూర్య న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కలెక్టర్ కార్యాలయంలో రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో రెవెన్యూ విభాగంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ తో పాటు రైతు సంఘం సహాయ కార్యదర్శిలు ఏ కృష్ణ , కోటకొండసూరి,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్యదర్శి జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శికి జి రామకృష్ణ మాట్లాడుతూ రెవిన్యూ డిపార్ట్మెంట్ లో అవినీతిని పూర్తిగా ప్రక్షాళన చేయాలని కలెక్టర్ ను కోరారు రాజకీయ నాయకుల నియామకాలకు అవకాశం ఇవ్వడం వలన అవినీతి యదేచ్ఛగా జరుగుతున్నది . గ్రామ సర్వేయర్ నుండి మొదలుకొని వీఆర్వో ఆర్ఐ తాసిల్దార్ వరకు విచ్చలవిడిగా బడుగు బలహీన వర్గాల రైతుల నుండి ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పంటలు లేవు రైతుల పరిస్థితి బాగాలేదు అయినా కనికరము లేని రెవెన్యూ అధికారులు జలగల్లాగా పీల్చి పిప్పి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ఉదాహరణకు ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో తలారి వసంత అనే రైతుకు 40 సెంట్లు భూమి ఆన్లైన్లో ఎక్కించడం కోసం మూడుసార్లు రిజెక్ట్ చేశారు దీని వెనకాల ఉన్న రహస్యం ఏమిటి .ఇదే గ్రామంలో ఆన్లైన్లో సమస్యలు ఎన్నో ఉన్నాయి రైతులు చెప్పడానికి భయభ్రాంతులకు గురవుతున్నారు అని కలెక్టర్ దృష్టికి



తీసుకువచ్చారు విచారణ చేస్తే అనేక విషయాలు బయటికి వస్తాయని ఆయన అన్నారు. వీటితో పాటుగా అనేక భూ సమస్యలు ప్లాట్ లలో విఆర్ఓ మహబూబ్ బాషా విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతూ ఉన్నారని అన్నారు అనర్హులైన వారికి ఎందరికో మాజీ తాసిల్దార్ గారి సంతకాన్ని ఫోర్జరీ చేసి పట్టాలు ఇచ్చినట్లు తెలుస్తుంది ఏపీ సీడ్స్ లో పని చేసే అధికారులు మీరు అనర్హులైనప్పటికీ ఇచ్చారని తెలిసింది కురువ జయన్న ఇంటి వెనకాల చాలామందికి ఇచ్చినట్టు 18 మంది దగ్గర 53 వేల చొప్పున వసూలు చేసుకున్నాడని , అదేవిధంగా మీది వేముల వీఆర్వో గా పని చేసినప్పుడు ఏపీఐఐసీలో పోయిన భూములు పేదవారికి నష్టపరిహారం ఇవ్వకుండా వారి భూములు అయినప్పటికీ వీఆర్వో మరియు ఇతర పెద్దలు కలిసి పంపిణీ చేసుకున్నారని అది మనసులో పెట్టుకొని ఇప్పుడు జరిగిన హత్య కూడా ఇది ఒక భాగమని ప్రజలందరూ కూడా చెప్పుకుంటున్నారు పేపర్లో కూడా వార్త వచ్చింది వీఆర్వో మహబూబ్ బాషా ఒక సమగ్రమైన దర్యాప్తు చేయమని విజ్ఞప్తి చేశారు వస్తున్న ఆదాయం ఎంత అతనికి ఉన్న ఆస్తి ఎంత వీటిపై విచారణ చేస్తే తెలుస్తుంది అని అన్నారు.కల్లూరు మండలం చెట్ల మల్లాపురం గ్రామంలో శివప్రసాద్ అనే వ్యక్తి భూమిని ఆన్లైన్ చేయడం కోసం లక్షల రూపాయలు డిమాండ్ చేసి కొంత అమౌంట్ తీసుకున్నట్టు సమాచారం ఉంది మరియు కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో ఉగాది గిడ్డయ్య అనే రైతుకు 70 సెంట్ల భూమి ఉంది ఆ భూమిని సర్వే చేయించడం కోసం నాలుగు నెలలుగా గ్రామ సర్వేయర్ చుట్టు తిరుగుతున్న సర్వే రిపోర్ట్ ఇవ్వలేదు దానికి కారణం సెంటుకు 500 చొప్పున 35 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు కనుక ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గ్రామాల్లో జరుగుతున్న అవినీతి పై సమగ్రమైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.సామాన్య ప్రజలను రైతులను రెవెన్యూ అధికారులు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ వెంటనే అవినీతికి పాల్పడి రైతులను ఇబ్బందులకు గురి చేసిన వారిపై జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నవ్వేను ఆదేశించారు.

సూర్య
మంగళవారం 22 జూలై, 2025

# బీజేపీ నూతన నియామకాలు




**జగ్గయ్యపేట జూలై21 సూర్య న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అన్నెపాగా ప్రఫుల్ల శ్రీకాంత్ రెండోసారి నియమితులైనారు, కల్లూరి శ్రీ వాణి జిల్లా కార్యదర్శిగా నియమితులైనారు. ఈ అవకాశం ఇచ్చిన జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ కు వారు ధన్యవాదాలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీలో ఎస్సీ ఎస్టీ బీసీలకు సముచిత స్థానం ఉంటుందని ఈ నియామకాలు తెలియజేస్తున్నాయని అన్నారు. జిల్లా బాధ్యతలలో నియమితులైన శ్రీకాంత్ ను,శ్రీ వాణిని జగ్గయ్యపేట నియోజకవర్గం బిజెపి నాయకులు కార్యకర్తలు,జిల్లా నాయకులు అభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతులు సహకరిస్తే సహకార సొసైటీను
# మరింత అభివృద్ధి చెస్తా.ఎమ్మెల్యే బీవి

### సహకార సంఘం చైర్మన్‌గా గోపాల్ ప్రమాణ స్వీకారం

**నందవరం జులై 21 సూర్య న్యూస్:** రైతులు సహకరిస్తే సొసైటీలను మరింత అభివృద్ధి చేస్తామని, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన నందవరం లో సహకార సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం నూతన చైర్మన్ గా దర్మపురమ్ గాజుల గోపాల్, ఉపాధ్యక్షులుగా మహేష్, డైరెక్టర్ గా భీమశేఖర్ ఎమ్మెల్యే బివి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బివి మాట్లాడుతూ. కమిటీ చైర్మన్, డైరెక్టర్లు రైతులకు అన్ని విధాల సహకారాలు అందించి వారి సహకారంతో సొసైటీలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ. మాపై ఎంతో నమ్మకంతో ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు బివి జయనాగేశ్వర రెడ్డి కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మీరు మాపై ఉంచిన నమ్మకాన్ని పాడు చేయకుండా రైతులకు అన్ని విధాల సహకరించి సొసైటీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ముందుగా బివి జయనాగేశ్వర రెడ్డి కి శాలువాలు, పూలమాలలతో, ఘజమాలతొ, ఘన స్వాగతం పలికారు.అనంతరం చైర్మన్ గోపాల్ కు మండల నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ మల్లయ్య, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు దేశాయ్ మాధవరవు, సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్, మండల కన్వీనర్, ఖాసీం వలి, వెంకట రామిరెడ్డి, నారాయణ రెడ్డి, నాగరాజు గౌడ్, చిన్న రాముడు,లక్ష్మన్న ,డాక్టర్ ఈరన్న, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## మండలంలోని ప్రధాన...
# సమస్యలను పరిష్కరించండి

### మండల బిజెపి నాయకులు

**దేవనకొండ జూలై 21 సూర్య న్యూస్:** మండలంలోని ప్రధాన సమస్యలపై ఎంపీడీవో జ్యోతి కి సమస్యలను వివరించారు. అనంతరం ఎంపీడీవో కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు బొలెద్దుల కిరణ్ బిజెపి సీనియర్ నాయకులు జంగం వీరయ్య మాట్లాడుతూ మండలంలో గ్రామాలలో నెలకొన్న పలు సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లారు వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు పల్లె దొడ్డి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి, మురుగునీరు చేరుకుని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రహదారిపై నిల్వ ఉన్న నీటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రంగస్వామి, మండల బిజెపి నాయకులు పల్లె దొడ్డి రాముడు పాల్గొన్నారు.



# కరాటి పోటీలలో సత్తా చాటిన పాఠశాల విద్యార్థి అన్వితారెడ్డి

**గుంతకల్లు జూలై 21 సూర్య న్యూస్ :** పట్టణంలోని పాఠశాల విద్యాసంస్థలో ఎనిమిదో తరగతి చదువుతున్న అన్విత రెడ్డి కడపలోని మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం




జరిగిన దక్షిణ భారత స్థాయి, కరాటే పోటీలలో గోల్డ్ మెడల్ సాధించింది, మరొక పోటీలలో ద్వితీయ స్థానం సంపాదించింది.ఈ సందర్భంగా గుంతకల్లు పట్టణంలో గల గోజూరియా కరాటి అకాడమీ మాస్టర్ దినేష్ మాట్లాడుతూ మా అకాడమీ కి చెందిన 12 మంది బాల బాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారని, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వారితో పోటీపడి, ప్రతి ఒక్కరూ ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రశంసా పత్రాలు పొందారని తెలిపారు.ముఖ్యంగా ఈ పోటీలలో అన్విత రెడ్డి ఉత్తమ ప్రతిభ కనపరిచిందని తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న వైకుంఠం శివప్రసాద్,వైకుంఠం జ్యోతి దంపతులు

**హొళగుంద జూలై 21సూర్య న్యూస్:** కూటమిపాలన ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజాసంక్షేమం సాధ్యమని తెదేపా రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అన్నారు. సోమవారం హొళగుంద మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైకుంఠం జ్యోతి, రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం ప్రసాద్ మండల కేంద్రంలోని స్థానిక బస్టాండు, బీసీ కాలనీ లలో ఇంటింటికి తిరుగుతూ మొదటి ఏడాది కూటమిపాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి నెలలోనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం ద్వారా వృద్ధాప్య పెన్షన్లు 3000 రూపాయల నుండి 4000/రూపాయలకు, వికలాంగుల పెన్షన్లు 3000 రూపాయల నుండి 6000 రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు.దీపం పథకం ద్వారా రూ.2601 కోట్ల రూపాయల బడ్జెట్ తో ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామని అన్నారు.పేదల కడుపు నింపేందుకు 5 రుపాయలకే నాణ్యమైన భోజనం అందించే 204 అన్నా క్యాంటీన్లు పునః ప్రారంభించామని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మెగా డిఎస్సి ద్వారా 16347 పోస్టులు ప్రకటించి డీఎస్సీ పరీక్షలు నిర్వహించామని, త్వరలోనే ఉద్యోగాల భర్తీ చేస్తామని అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో





భాగంగా నాణ్యమైన సన్నబియ్యంలో ఇంటర్ విద్యారులకు కూడా మధ్యాహ్నం భోజన పథకం అందిస్తున్నామని అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఒక ఇంట్లో ఎంతమంది బడికి వెళ్లే పిల్లలున్నా పార్టీలకతీతంగా అందరికీ తల్లికి వందనం పథకం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు తమ జిల్లా పరిధిలో ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలోని గ్రామాల్లో మొదటి ఏడాది దాదాపు 11వేల కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదే అని అన్నారు. అధికారం చేపట్టిన ఏడాదిలోపే ఇన్ని సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నమని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ తెలుగు యువత కార్యదర్శి చిన్నహేట శేషగిరి,తెదేపా మండల కన్వీనర్ తిప్పయ్య,తెదేపా సీనియర్ నాయకులు గోవిందు గౌడ్,తెదేపా యువ నాయకుడు హెబ్బటం విష్ణువర్ధన్ రెడ్డి,రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఆదమ్,టిడిపి నాయకులు నబి రసూల్,దర్గప్ప,ఎర్రి స్వామి,వీరేంద్ర, వైకుంఠం యూత్ వలి, గిరి,అయ్యప్ప, ఐ టి డి పి హనుమంతు, జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ జయరాం, తెదేపా అనుబంధ సంస్థ సభ్యులు ,తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2003-04 పూర్వ విద్యార్థులు అందరికీ
# ఆదర్శనీయం-ఎమ్మెల్యే సత్యప్రభ

### సొంత ఖర్చులతో తరగతి గదిని ఆధునీకరించిన పూర్వ విద్యార్థులు

**ప్రత్తిపాడు జూలై 21సూర్య న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలిచారు. 2003%-%04 సంవత్సరంలో ఆ



పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అంతా ఒక్కటై తాము విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలలో తమ కంటూ ఒక ప్రత్యేక స్థానం ఉండాలని భావించారు. అనుకున్నదే తడువుగా అన్ని వసతులు ఉన్న పాఠశాలలో నాడు తామంతా చదువుకున్న తరగతిగదినే ఆధునీకరించాలి నిర్ణయించుకున్నారు.తలో చేయి వేసుకుని ఆ తరగతి గదిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.తరగతి గదిలో చక్కని బ్లాక్ బోర్డు,టీవీ,టైల్స్, ఫ్యాన్లు వంటి విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేసి పాఠశాల గది తలుపులు, కిటికీలు రంగులతో తరగతి గదిని చూడచక్కగా తీర్చిదిద్దారు.పాఠశాలలో అన్ని తరగతి గదులకన్నా ఇది భిన్నంగా ఆకర్షణీయంగా రూపుదిద్దుకుంది.ఈ గదిని స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ విద్యా బుద్ధులు నేర్చుకున్న పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తోడ్పాటును అందించడం అభినందనీయమన్నారు. అనంతరం విశ్రాంత ఎంఈఓ ముక్కు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు వీరకమలావతి, జగన్నాధరాజులను ఎమ్మెల్యే సత్యప్రభ,పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో కోసూరి సతీష్, ఆనాల ఉమాశంకర్,పెల్లూరి అనిల్, పోతుల కృష్ణవేణి,బల్లా సతీష్,సాహితీ తదితరులు పాల్గొన్నారు.



## నందికొట్కూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో
# సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేయాలి

**నందికొట్కూరు జూలై 21 సూర్య న్యూస్:** నందికొట్కూర్ ఆర్టీసీ డిపో ముందు సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేయాలని సోమవారం ధర్నా నిర్వహించారు . అనంతరం ఆర్టీసీ డిఎం నాగరాజు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ నందు సైకిల్ స్టాండ్ పార్కింగ్ సదుపాయాన్ని కల్పించాలి అన్నారు. నంద్యాల కర్నూలు ఆత్మకూరు, గుంటూరు రహదారులకు అనుసంధానంగా ఉండేటువంటి నందికొట్కూర్ ఆర్టీసీ డిపోలో ప్రయాణికులు నిత్యం బైక్లు ఇక్కడ పెట్టి రెండు మూడు రోజులైనావాహనదారులు సుదూర ప్రాంతాలకు బైకులు స్టాండ్ లో పెట్టి టోకెన్ తీసుకొని ధైర్యంగా వెళ్లే వారని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. బస్సులు నిలబడసిన చోట బైకు పార్కు చూసి వెళుతున్నారు. గతంలో నందికొట్కూర్ ఆర్టీసీడిపో ఆధ్వర్యంలో పార్కింగ్ టెండర్ వేసి స్టాండ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత కొంతకాలంగా టెండర్ కు ఎవరు ముందుకు రావడంలేదని కారణంతో టెండర్ వేయడం లేదన్నారు. స్టాండ్ లేకపోవడంతో వాహనదారులు బైకులను డిపోలోకి పోయేటువంటి దారిలో అడ్డంగా పెడుతూ ప్రయాణికులకు ఇబ్బందులు కు గురవుతున్నారు. ప్రయాణికులు వాహనాలను అక్కడ పెడితే ఈ మధ్యకాలంలో బైకు దొంగతనాలు ఎక్కువగా నందికొట్కూరు ప్రాంతంలో జరుగుతున్నాయి. తిరిగి వచ్చేసరికి బైక్ ఉంటుందో లేదని ఆలోచనతో ఆవేదన చేసుకున్నారు గురి కావడం జరుగుతుంది అన్నారు. టెండర్ వేయడానికి ఆర్టీసీ అధికారులు గతంలో వేసిన టెండర్ కంటే తక్కువగా వేస్తున్నారని షాక్ తో కాలయాపన చేస్తున్నారని దీనివలన ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందులకు గురి అవుతున్నారని తక్షణమే ఆర్టీసీ యాజమాన్యం డిపో మేనేజర్ జోక్యం చేసుకొని టెండర్ వేయాలని లేనిపక్షంలో సిపిఐ ఎంఎల్ఏ లివరేషన్ పార్టీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్ బి బి లక్ష్మీదేవి, ముత్తు జాబి,చెరుకుచెర్ల గాబ్రియల్, కడుపు సోమన్న, షేక్షావలి, వేల్పుల ఏసన్న, టీ నరసింహులు, వి సుధాకర్, సోమనాయుడు, సోమప్ప, మహబూబ్ బాషా, మాధవ నాయుడు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ మిధున్ రెడ్డి అరెస్టును ఖండిస్తున్నా కేసులకు భయపడే ప్రసక్తే లేదు

### భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదు..మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

**నంద్యాల టౌన్ జులై 21 సూర్య న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని లిక్కర్ స్కామ్ కేసులో ఇరికించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తాము కేసులకు భయపడే ప్రసక్తే లేదని భవిష్యత్తులో మూల్యం చెల్లించక తప్పదని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కూటమి ప్రభుత్వ నేతలపై మండిపడ్డారు.సోమవారం స్థానిక వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మీడియా సమావేశం ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం నేతలు వైయస్ఆర్సీపీ నాయకుల పై కార్యకర్తలపై అలాగే సోషల్ మీడియా యాక్టివిష్టులపై తప్పుడు కేసులు బనాయిస్తూ జైళ్ళ లోకి నెడుతున్నారని, ఇటువంటి కక్షపూరిత విధానాలపై తీవ్రంగా మండిపడ్డారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది దాటిపోతున్న కూడా రాష్ట్రంలో ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన లేదని, అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కకు నెట్టి కేవలం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులపై, అలాగే ప్రభుత్వంలో పని చేసిన ఉన్నత స్థాయి అధికారులైన ఐఏఎస్ లు , ఐపీఎస్ ల పై క్షపూరితంగా వ్యవహరిస్తూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ కేసులు పెట్టి జైళ్ళ లోకి నెడుతున్నారని అన్నారు. లిక్కర్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేసి చార్జి షీట్ లో పేరు చేర్చడం కూటమి ప్రభుత్వ దుర్మార్గ చర్యలకు పరాకాష్ట అన్నారు. లిక్కర్ స్కామ్ లో నాడు యాభై వేల కోట్లు దోచుకున్నారని, 40 వేల కోట్లు దోచుకున్నారని, మరోసారి 30 వేల కోట్లు దోచుకున్నారని, మూడు వేల కోట్లు దోచుకున్నారని, నేడు 2వేల కోట్లు దోచుకున్నారని కూటమి నేతలు అసత్యపు ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. డైవర్ట్ పాలిటిక్స్ కు కేరాఫ్ అడ్రస్ గా కూటమి ప్రభుత్వ నేతలు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. తిరుపతి లడ్డు విషయంలో చేసిన రాద్ధాంతం ప్రజలు మరచిపోరని అన్నారు. ఎల్లో



మీడియాని అడ్డుపెట్టుకొని అనేక కథనాలను వండి వారుస్తూ ప్రజల దృష్టిని మరలుస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో మద్యం ఏరులై పారుతున్నదని, అడుగడుగునా బెల్టు షాపులు నిర్వహిస్తూ త్రాగండి తూగండి అనే రీతిలో నేడు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు విషయం రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేదని కేంద్ర ప్రభుత్వం చట్ట పరిధిలో తన పని తాను చేసుకొని వెళ్లిందని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను పంచుకున్న సోషల్ మీడియా యాక్టివిష్టులను అరెస్టులు చేసి రిమాండ్లు, తప్పుడు కేసులను బనాయిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కాలం దాటిపోయిందని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారా లేదో ప్రజలకు తెలియజేయాలన్నారు. తల్లికి వందనం పథకాన్ని ఎంతవరకు అమలు చేశారు? ఎంతమంది తల్లులకు వారి ఖాతాల్లో నగదును బదిలీ చేశారో చెప్పాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మబడి పథకం సంబంధించి తల్లుల ఖాతాలలో నగదును బదిలీ చేశామని పేర్కొన్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో గత ప్రభుత్వం ఇచ్చిన పథకాల కంటే ఎక్కడ కూడా ఒకరికైనా ఎక్కువ ఇచ్చిన దాఖలాలు లేవని, నంద్యాలలోని వివిధ వార్డులలో ఇప్పటికీ కూటమి ప్రభుత్వం హయాంలో తల్లికి వందనం పథకంలో భాగంగా ఇచ్చిన నగదు బదిలీల సంఖ్యను వివరించారు. తల్లికి వందనం అనే పథకం ఎంత మందికి ఇచ్చారు ఎంత బదిలీ చేశారు అన్నది ప్రజలకు పారదర్శకంగా చెప్పాల్సిన అవసరం ఉందని సూటిగా ప్రశ్నించారు. కేవలం కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి నేతలను అణిచివేయాలని చిత్తూరులో పెద్దిరెడ్డి కుటుంబాన్ని అణచివేసేందుకు చేసిన కుట్రలో భాగంగా ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేసి కేసులో ఇరికించారని, ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇలాగే వైఎస్సార్సీపీ కి చెందిన మాజీ మంత్రులను, ఎమ్మెల్యేలను అరెస్టు చేశారని వెల్లడించారు. సీనియర్ ఐపీఎస్ లు, ఐఏఎస్ ల ను కూటమి ప్రభుత్వం యొక్క కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నదని, ఆ అధికారులు వారి ఉద్యోగాలకు రాజీనామాలు చేసి వెళ్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం శాశ్వతంగా అధికారంలో ఉంటామనుకోవడం పొరపాటని, తప్పుడు విధానాలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి గద్దె దింపుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడ దాల్మిల్ అమీర్ బాష, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృత రాజ్, జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు టీవీ రమణ, కౌన్సిలర్స్ విజయభాస్కర్, శాదిక్ భాష, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, జలీల్, కాల్వ నాగరాజు, ఎర్రన్న, పార్టీ నేతలు పాల్గొన్నారు.